జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 13 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 218 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:08 AM , సూర్యాస్తమయం : 06:03 PM. దిన ఆనందాది యోగము : కాల దండ యోగము , ఫలితము: అపశకునములు , ప్రమాద సూచనలు.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com


## సరిహద్దుల్లో పటిష్ఠ భద్రత

### ఉగ్ర కుట్రలు పన్నుతున్న పాక్

దీపావళి పండుగ శీతాకాలం సమీపిస్తున్న వేళ పాకిస్థాన్‌తో అంతర్జాతీయ సరిహద్దు వద్ద సరిహద్దు భద్రతా దళం బీఎస్ఎఫ్ భద్రత కట్టుదిట్టం చేసింది. ఆధునిక పరికరాలతో గస్తీ కాస్తోంది. పాకిస్థాన్ వైపు నుంచి వచ్చే

మిగతా1 2లో..

## గేట్ గడువు అక్టోబర్ 13కి పొడిగింపు

భారతదేశంలో నిర్వహించే కష్టతరమైన పరీక్షలలో గేట్ పరీక్ష ఒకటి. గేట్ ఎగ్జామ్ కోసం ప్రిపేర్ అవుతున్న చాలా మంది విద్యార్థులకు ఇది ఊరట కలిగించే విషయం. ఐఐటీ గౌహతి గేట్ అప్లికేషన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీని

మిగతా 2లో..



# దాయాదిపై అఫ్ఘాన్ యుద్ధం

- ఇరుదేశాల మధ్య తీవ్ర ఘర్షణలు
- పాక్ సరిహద్దుల్లో అఫ్ఘాన్ దాడులు
- నెలకొన్న భీకర యుద్ధ వాతావరణం
- 58 మంది పాకిస్థాన్ సైనికులు మృతి
- పలువురు అఫ్ఘాన్ సైనికులు మృతి
- 25 పాక్ ఆర్మీ పోస్ట్‌ల స్వాధీనం
- అఫ్ఘానిస్థాన్ సరిహద్దు మూసివేత



యుద్ధం మొదలైంది.. దాయాదీ దేశం పాకిస్తాన్‌తో ఆఫ్ఘనిస్తాన్ పోరాడుతోంది. ఇరుదేశాల మధ్య ఘర్షణలు మిన్నంటాయి. పాక్‌కు చెందిన పలు ఆర్మీ పోస్టులను తాలిబాన్ ఇస్లామిక్ ఎమిరేట్స్ ఫోర్సెస్ స్వాధీనం చేసుకుందని ఆఫ్ఘాన్ డిఫెన్స్ మినిస్ట్రీ వెల్లడించినట్లు టోలో న్యూస్ తెలిపింది. ఇక కూనార్, హెల్మండ్ ప్రావిన్స్ లో రెండు పాక్ పోస్టులను సైతం ధ్వంసం చేసినట్లు తెలిపింది. ఇటీవల కాబూల్ పై పాక్ వైమానిక దాడులు జరిపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా ఆఫ్ఘనిస్తాన్ పాకిస్తాన్ మధ్య ఘర్షణలు తారస్థాయికి చేరాయి. అక్టోబర్ 9వ తేదీ పాకిస్తాన్ జలాలబాద్ ఆఫ్ఘనిస్తాన్ లోని టీటీపీ చీఫ్ నూర్‌వలి మహమ్మద్ లక్ష్యంగా చేసుకొని వైమానిక దాడులు చేసింది. అక్టోబర్ 11 నంగరహర పునార్ ప్రోవిన్సులో పాకిస్తాన్ సైనిక పోస్టులపై దాడులు ప్రారంభించింది. ఇక పాకిస్తాన్‌కు చెందిన పలు పోస్టులపై ధ్వంసం చేస్తూ వచ్చింది. ఆఫ్గాన్ సరిహద్దు దళాలు, పాకిస్తాన్ దళాల మధ్య ఘర్షణలు ఇంకా కొనసాగుతున్నాయి. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఈ ఘర్షణలో 12 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారని మరి కొందరు తీవ్రంగా గాయపడ్డారని మీడియా

మిగతా 2లో..

## కరీంనగర్‌లో పథ సంచలన్

### ఆర్ఎస్ఎస్ యూనిఫామ్‌లో బండి సంజయ్

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (%=చూ%) శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ జిల్లాలో పథ సంచలన్ (ఆర్ఎస్ఎస్ కవాతు) జరిగింది. ఇందులో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. ఆర్ఎస్ఎస్ యూనిఫామ్‌లో ఆయన లుక్ అదిరి పోయింది. రాష్ట్రీయ స్వయం సేవక్‌గా బండి సంజయ్.. %=చూ% కవాతులో పాల్గొన్నారు. రాంనగర్ నుండి శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ గ్రౌండ్ వరకు రూట్ మార్చ్ సాగింది. రాంనగర్ సత్యనారాయణ స్వామి టెంపుల్ నుండి %=చూ% రూట్ మార్చ్ లో పాల్గొన్నారు బండి సంజయ్. %=చూ% వస్త్రధారణలో ఆయన

మిగతా 2లో..





# ఎస్సారెస్పీ 2కి దామోదర్ రెడ్డి పేరు

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

### 24 గంటల్లో జీవో జారీ చేస్తామన్న సీఎం

### దామోదర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరు

నల్గొండ జిల్లాలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే దాని క్రెడిట్ రాంరెడ్డి దామోదర్ రెడ్డిదేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు ఆర్‌డీఆర్ (మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి) ఎస్సారెస్పీ 2గా నామకరణం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మాజీ మంత్రి పేరును ఎస్సారెస్పీ 2కు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 24 గంటల్లో జీవో జారీ చేస్తామన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. 'రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. ఆయన మరణం చాలా బాధాకరం, కానీ ఆయన జీవితం త్యాగానికి, నిబద్ధతకు, ప్రజాప్రేమకు నిలువెత్తు నిదర్శనం. ప్రజా జీవితంలో ఉన్నత స్థాయికి చేరినా.. ఆస్తుల కోసం కాదు, కార్యకర్తలు, పార్టీ కోసం పని చేశారు. నేటి కాలంలో ఒక్కసారి ప్రజా ప్రతినిధి అయినా కోట్లు కూడబెడతారు. కానీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాత్రం ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో వారసత్వంగా వచ్చిన వేలాది ఎకరాల భూములనూ త్యాగం చేశారు. ఆయన నిస్వార్థ రాజకీయానికి నిలువెత్తు నిదర్శనం. నల్గొండ జిల్లాలో

మిగతా 2లో..

## బీసీ రిజర్వేషన్ల జీవో 9 అమలుకు కసరత్తు

- నేడు సుప్రీంకు తెలంగాణ ప్రభుత్వం!
- పటిష్ఠమైన వాదనలు వినిపించేలా ప్రణాళిక
- కమిషన్ నివేదికలను సుప్రీంకు అందించే చాన్స్

తెలంగాణ ప్రభుత్వం నేడు సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది. బీసీ రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే విధించడంతో, ఆ తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ ప్రభుత్వం

మిగతా 12లో..

## కారు కావాలా, బుల్డోజర్ కావాలా తేల్చుకోండి

- కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలి
- అవినీతి సొమ్మును జూబ్లీహిల్స్ లో ఖర్చుపెడతారు
- కాంగ్రెస్ పార్టీ ఓటుకు 10000 ఇస్తుంది
- బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి పనికిరాని పార్టీ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మరోవైపు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల నుంచి చేరికలు ఊపందుకున్నాయి. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో.. బీఆర్ఎస్ పార్టీలో చేరిన షేక్‌పేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు చెర్క మహేష్ బీఆర్ఎస్ లోకి చేరారు. ఈ క్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలా, బుల్డోజర్ కావాలా నిర్ణయించుకోవాలన్నారు. జూబ్లీహిల్స్

మిగతా 12లో..

# బీసీ రిజర్వేషన్లపై పోరాడుదాం

- ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది
- 18న తెలంగాణ బంద్ నిర్వహిస్తాం
- అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్
- మద్దతివ్వని పార్టీలన్నీ బీసీ ద్రోహులే
- ఎంపీ ఆర్ కృష్ణయ్య కీలక వ్యాక్యలు
- కిషన్‌రెడ్డిని కలిసిన బీసీ నేతల బృందం
- 'రాష్ట్ర బంద్'కు మద్దతివ్వాలని వినతి
- 14న నిర్వహించే బంద్ 18కు వాయిదా
- బీసీ జేపీసీ ఏర్పాటు: చైర్మన్‌గా కృష్ణయ్య



బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ ఈ నెల 18న తెలంగాణ బంద్ నిర్వహిస్తామని ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్ నిర్వహిస్తామని ఆయన అన్నారు. రాజకీయ పార్టీలు, కుల సంఘాలు బంద్‌కు మద్దతివ్వాలని కోరారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసి బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వాలని కోరామని, పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారని కృష్ణయ్య తెలిపారు. ముందుగా ఈనెల 14న తెలంగాణ బంద్ నిర్వహించాలని అనుకున్నా, దాన్ని ఈనెల 18వ తేదీకి మార్చుతూ నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పునకు నిరసనగా ఈ నెల 18న నిర్వహించనున్న 'రాష్ట్ర బంద్'కు మద్దతివ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య శనివారం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలోని ప్రతినిధి బృందం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డితో సమావేశమైంది.

మిగతా 12లో..

## వెయ్యేండ్లు నిలిచేలా మేడారం అభివృద్ధి

### వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని సమ్మక్క సారలమ్మ వన దేవతలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పాటు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వెయ్యేండ్లు

మిగతా 12లో..

## నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్

హైదరాబాద్ మహానగరం పరిధిలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నేడు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. సోమవారం అక్టోబర్ 13 నుంచి ఈ నెల 21 వరకు ప్రభుత్వ సెలవు దినాలు మినహా నామినేషన్లను స్వీకరిస్తారు. అభ్యర్థులు తమ నామినేషన్లను షేక్ పేట్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ ఆఫీస్‌లో

మిగతా 12లో..

## తెలంగాణలో నిర్మాణ రంగం

# పరుగులు..

- ఇళ్ల రిజిస్ట్రేషన్లు భారీగా పెరిగాయి
- సేవల రంగంలో 15.4 శాతం వృద్ధి రేటు
- ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




తెలంగాణ వ్యాప్తంగా 2024-25లో రియల్ ఎస్టేట్, వృత్తిపరమైన సేవల రంగం 15.4 శాతం వృద్ధి రేటును నమోదు చేసిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మరోవైపు నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి రేటుతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.80వేల కోట్లకు పైగా సమకూర్చినట్లు ఆయన తెలియజేశారు. అదే విధంగా స్టేట్ సర్వీసెస్ జీఎస్ డీపీలో ఈ రెండు రంగాల వాటానే 24.9 శాతంగా ఉన్నట్లు మంత్రి స్పష్టం చేశారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ కౌన్సిల్(నారెడ్కో) తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో హైటెక్స్ లో నిర్వహించిన '15వ నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో'లో ఆయన ఆదివారం పాల్గొని ప్రసంగించారు. "హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ %-% మల్కాజ్ గిరి జిల్లాల పరిధిలో 2024 సెప్టెంబర్ లో రూ.2820 కోట్ల విలువైన 4903 ఇళ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. తాజాగా 2025లో సెప్టెంబరు నాటికి రూ.4804 కోట్ల విలువైన 6612 ఇళ్ల రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. గతేడాదితో పోలిస్తే ఇది 35 శాతం అధికం. విలువలో వార్షిక వృద్ధి

మిగతా 2లో..

# సంపాదకీయం

## కబుర్లు చెప్పి కాలం గడిపేస్తున్నారు

సంక్షేమ హాస్టళ్లు ప్రాణాలు తీస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో పిల్లలు ఇటీవలి కాలంలో మృత్యు ఒడికి చేరారు. ఇందుకు రకరకాల కారణాలు ఉన్నాయి. అయితే అన్ని కారణాలు ఒకే విధంగా ఉన్నాయి. ఇందులో సర్కార్ వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. విద్యారంగం, సంక్షేమ హాస్టళ్ల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది. ఓట్ల పథకాలపై ఉన్న శ్రద్ధ హాస్టళ్లపై లేదు. పాఠశాలల అభివృద్ధిపై లేదు. వైద్యరంగం అభివృద్ధిపై లేదు. సర్కార్ వారి మాటలు నమ్మి పిల్లలను హాస్టళ్లకు పంపిన తల్లిదండ్రులు క్షోభకు గురవుతున్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతల కారణంగా చదువులు అర్ధాంతరంగా ఆగిపోకూడదన్న సంకల్పంతో గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటయ్యాయి. ఆరోగ్యకరమైన, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో ఎదిగే అవకాశాలను, సౌకర్యాలను పిల్లలకు అందిస్తూ ఉన్నత విద్యావంతులను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అణగారిన వర్గాల విద్య, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక అన్యాయం, దోపిడీల నుంచి వారిని రక్షించాల్సి ఉంది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో విద్య అంగడి సరుకుగా మారిపోయింది. రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యాల అమలు ఊసేలేదు. సరళీకరణ విధానాలతో కుటుంబాలు గడవడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో  పేద, అణగారిన వర్గాలకు చెందిన లక్షల మందికిపైగా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లే ఆధారమవుతున్నాయి. వీటికి సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం, డైట్ ఛార్జీలు చెల్లించకపోవడం ఆనవాయితీగా మారిపోయింది. మెనూ అమలు ఊసేలేదు. పౌష్టికాహారం అందకపోవడం, తాగునీటి కాలుష్యం, అపరిశుభ్రత తదితర కారణాల వల్ల తరచూ అతిసార, విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురవడం సర్వసాధారణమైపోయింది. విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి. తెలంగాణలో ఘనత వహించిన కెసిఆర్ పాలనలో హాస్టళ్లు ఘనంగా వెలిగాయని, ఇప్పుడు హాస్టళ్లలో మరణ మృదంగం మోగుతోందని ఇటీవలి కాలంలో కెటిఆర్ బృందం ఘోషించింది. మరి పదేళ్లలో హాస్టళ్లు బాగుంటే..బాగుచేసి ఉంటే ఇప్పుడే ఎందుకు ఈ అధ్వాన్న పరిస్థితి వచ్చిందో నాటి బిఆర్ఎస్ పాలకులు చెప్పలేకపోయారు. పదేళ్ల అధికారం మత్తులో అంతా బాగుందని ప్రచారం చేసుకున్నారు. బంగారు పళ్లెంలో పిల్లలు భోంచేస్తున్నారని బిల్డప్ ఇచ్చారు. ఇక ఇప్పుడ రేవంత సర్కార్ కూడా అంతకు మించి అన్నట్లుగా వ్యవహరిస్తోంది. రకరకాల స్కూళ్ల పేరుతో ఊదరగొడుతోంది. స్కూళ్లనే అభివృద్ధి చేసి,పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేసి,హాస్టళ్లను తగ్గించాలన్న ప్రణాళిక ఉన్నట్లు చెప్పారు. కానీ అలా జరగలేదు. స్కూళ్లలోనే హాస్టల్ వసతులు కల్పించి, పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేస్తామన్న ఆలోచన బాగానే ఉన్నా అదీ కార్యరూపం దాల్చలేదు. కస్మోటిక్ ఛార్జీలు పెంచామని చెప్పారు. కానీ ఏ హాస్టల్‌లో ఏ మేరకు సౌకర్యాలు ఉన్నాయో గుర్తించడం లేదు. అందరి సంక్షేమమే తమ లక్ష్యమంటూ ఊదరగొడుతున్న ప్రభుత్వాలు అధికారం అనుభవించడం కోసం నానా కబుర్లు చెప్పి కాలం గడిపేస్తున్నారు. చంద్రబాబు సమీక్షించని రంగం లేదు. అలాగే అడుగు ముందుకు పడిన దాఖలాలు కూడా లేవు. దీంతో హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆలనా పాలనా పట్టించుకునే వారే లేకుండా పోయారుజ ఏళ్ల తరబడి కలుషిత నీరు తాగుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, హైకోర్టు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మార్పేమీ రావడం లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇటీవల ఓ గిరిజన హాస్టల్‌లో ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. మంత్రులు వెళ్లి పరామర్శించారు. హాస్టళ్లను తనిఖీ చేశారు. కానీ మార్పు లేదు. పార్వతీపురం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత నీరు తాగడం వల్లే 9, 10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారు. 5వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న 611 మంది బాలికల్లో 140 మంది పచ్చకామెర్లకు గురై జిల్లా కేంద్ర, విశాఖ కెజిహెచ్‌లలో చికిత్స పొందుతున్నారు.విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు లేకపోతే ఎలా? అవసాన దశలో ఉన్న హాస్టల్ భవనాలు కూలిపోతే విద్యార్థులేం కావాలి? మన ఇంట్లో పిల్లల్ని నేలపై పడుకో బెడతామా? ఏటా ప్రభుత్వం కేటాయించే కోట్ల రూపాయలు ఏమవుతున్నాయి? అన్నదానికి సమాధానం లేదు.పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదనడానికి కురుపాం హాస్టల్ దుస్థితే నిదర్శనం. ఆర్ఓ సిస్టమ్ పాడై, పరిశుభ్రమైన తాగునీరు అందుబాట్లో లేకపోవడమే విద్యార్థినుల ప్రాణాంతక పచ్చకామెర్లకు ప్రధాన కారణం. పిల్లలు ఇళ్ల వద్ద చనిపోతే ప్రభుత్వానిది బాధ్యతెలా అవుతుందని, నష్టపరిహారం ఎలా ఇస్తామని పార్వతీపురం జిల్లాకే చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి వ్యాఖ్యానించారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం వల్లే వారు హాస్టళ్లలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని పట్టించుకోక పోవడం సమంజసమా? బాధితులు, గిరిజనులు డిమాండ్ చేసిన విధంగా? మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించడంతోపాటు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు ఉన్నాయని, పశువులకు కూడా హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం చ చంద్రబాబు  ప్రకటించారు. పిల్లల హాస్టళ్లను మెరుగుచేయకుండా పశువులకు హాస్టల్ అనడం సమంజస మేనా? ఆర్థిక, సామాజిక అంతరాలకు అతీతంగా నవతరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగితేనే ఇటువంటి పరిస్థితులను అధిగమించగలం. ఆ దిశగా ప్రజలంతా సంఘటితంగా ఒత్తిడి తేవాలి. ప్రభుత్వాలు కూడా ఇంకా ఎంతోకాలం మభ్య పెట్టే పనులు మానుకోవాలి. స్కూళ్లను బలోపేతం చేసే యత్నాలు ముమ్మరం చేయాలి. నిధులు కేటాయించాలి. అప్పుడే భావితరం ఆరోగ్యవంతంగా చదువుకుని సమాజంలోకి అడుగపెట్టగలదు.

# దాయాదిపై అఫ్గాన్ యుద్ధం

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించింది. ఆఫ్గాన్ సైనికులు ఇప్పటికే పాకిస్తాన్ సైనికుల ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రాత్రి కాబుల్లో జరిగిన రెండు పేలుళ్ల తర్వాత తాలిబాన్ ప్రభుత్వం పాకిస్తాన్ సరిహద్దుల్లో వైమానికు దాడులు కూడా చేసింది. పాకిస్తాన్ ఆఫ్గాన్ గగనతలాన్ని ఉల్లంఘించి డ్యూరాండ్ లైన్ సమీపంలోని పాక్టికాలోని మార్కెట్ ప్రాంతంపై బాంబు దాడి కూడా చేసింది. ఇది రెచ్చగొట్టే చర్యగా ఆఫ్గాన్ తీవ్రంగా ఖండించింది. ఆఫ్గనిస్తాన్ రాజధాని కాబూల్ సమీపంలో పాకిస్తాన్ వైమానిక దాడులు నిర్వహించిన కొన్ని రోజుల తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. ఆఫ్ఘన్ తాలిబన్



బలగాలు నంగర్హార్, కునార్ లోని పాకిస్తాన్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని "ప్రతీకార" చర్యలకు దిగాయని ఆఫ్ఘనిస్తాన్ 201 ఖాలిద్ బిన్ వాలిద్ ఆర్మీ కార్ప్స్ పేర్కొంది. పక్తియా ప్రావిన్స్ లోని ఆర్యూబ్ జాజీ జిల్లాలో కూడా ఘర్షణలు చెలరేగాయి. వివాదాస్పద సరిహద్దు వెంట స్పీనా షాగా, గివి, మాని జాభా, పరిసర ప్రాంతాలకు అల్లర్లు, ఘర్షణలు విస్తరించాయి. ఆఫ్ఘన్ రక్షణ మంత్రిత్వ శాఖ దాడిలో పాకిస్తాన్ సైనిక స్థావరాలు, ఆయుధాలు, సామాగ్రి ధ్వంసమయ్యాయని పేర్కొంది, ఇందులో కునార్, హెల్మండ్ ప్రావిన్స్ లలో ఒక్కొక్కటి చొప్పున స్థావరాలు ధ్వంసం చేసినట్లు తెలిపింది.

తాలిబాన్ బలగాలు పాక్ నుంచి ఆయుధాలు, వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. తాలిబన్లు, పాక్ కు మధ్య పోరాటం తీవ్రమవుతున్నట్లు కనిపిస్తోంది. పక్తియా, పక్తికా, ఖోస్ట్, కునార్, హెల్మండ్, నంగర్హార్ ప్రావిన్స్ లలో ఒకే సమయంలో ఘర్షణలు జరిగినట్లు సమాచారం. 2021లో తాలిబాన్ తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆఫ్ఘన్ సరిహద్దులో జరిగిన తీవ్రమైన ఘర్షణలలో ఇది ఒకటి అని విశ్లేషకులు భావిస్తున్నారు.వైమానిక దాడులకు పాకిస్తాన్ ఎలాంటి బాధ్యత వహించలేదు. అయితే ఆఫ్ఘన్ భూభాగాన్ని ఉపయోగించకుండా పాకిస్తాన్ తాలిబాన్ (టిటిపి) ను నిరోధించాలని కాబూల్ ను కోరింది. ఆఫ్ఘన్ తాలిబాన్ తో సైద్ధాంతిక సంబంధాలున్న టిటిపి, 2021 నుంచి వందల మంది పాకిస్తాన్ సైనికులను హత్య చేసినట్లు ఆరోపించింది. "ఈ సాయంత్రం, తాలిబాన్ దళాలు ఆయుధాలను ఉపయోగించడం ప్రారంభించాయి. మేం మొదట సరిహద్దు వెంబడి మొదట తేలికపాటి, తరువాత నాలుగు పాయింట్ల వద్ద భారీ ఫిరంగి దాడులు చేశాము" అని పాకిస్తాన్ లోని ఖైబర్ కనుమ ప్రావిన్స్ లోని ఒక సీనియర్ అధికారి %ాఫీ%కి తెలిపారు. "పాకిస్తాన్ దళాలు భారీ కాల్పులతో స్పందించాయి. పేలుడు పదార్థాలను మోసుకెళ్తున్న మూడు అనుమానిత ఆఫ్ఘన్ క్వాడ్రాప్టర్లను కూల్చివేశాయి. తీవ్రమైన పోరాటం కొనసాగుతోందని పేర్కొన్నారు. కాగా ఆఫ్ఘన్ తాలిబాన్ తమ దళాలు సరిహద్దులో పాకిస్తాన్ సైనికులను హతమార్చి, పోస్టులను ఆక్రమించాయని ప్రకటించింది. గగనతల ఉల్లంఘనలకు ఇది ప్రతిస్పందన అని పేర్కొంది. అయితే పాకిస్తాన్ దీనిని ఖండించింది, బలమైన ప్రతిస్పందన ఇస్తామని హెచ్చరించింది. ఆఫ్ఘనిస్తాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తోందని పాకిస్తాన్ ఆరోపించగా, ఆఫ్ఘనిస్తాన్ తమ ప్రాదేశిక సమగ్రతను రక్షించుకుంటామని తెలిపింది. ఆదివారం ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం తమ దళాలు ఉమ్మడి సరిహద్దులో రాత్రిపూట జరిపిన ఆపరేషన్లలో 58 మంది పాకిస్తానీ సైనికులను చంపి 25 ఆర్మీ పోస్టులను తమ ఆధీనంలోకి తీసుకున్నాయని పేర్కొంది. తాలిబన్ ప్రభుత్వ ప్రధాన ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ ఒక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఆఫ్ఘనిస్తాన్‌లోని అన్ని అధికారిక సరిహద్దులు, వాస్తవ సరిహద్దుల్లో పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉంది. చట్టవిరుద్ధ కార్యకలాపాలు చాలా వరకు నిరోధించాం అని అన్నారు. ఘర్షణల్లో మరో 30 మంది పాకిస్తానీ సైనికులు గాయపడ్డారని కూడా ఆయన ధృవీకరించారు.పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్ భూభాగం, గగనతలంలో పదేపదే ఉల్లంఘనలకు పాల్పడినందుకు ప్రతిస్పందనగా ఈ చర్య చేపట్టినట్లు ఆఫ్ఘన్ రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. వ్యతిరేక పక్షం మళ్ళీ ఆఫ్ఘనిస్తాన్ ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘిస్తే, మన సాయుధ దళాలు దేశ సరిహద్దులను రక్షించడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి. బలమైన ప్రతిస్పందనను అందిస్తాయి అని మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. కాబూల్ పై దాడి జరగలేదని పాకిస్తాన్ ఖండించింది. 'బలమైన ప్రతిస్పందన' ఉంటుందని షరీఫ్ ప్రతిజ్ఞ చేశారు. ఈ వారం ప్రారంభంలో ఆఫ్ఘనిస్తాన్ అధికారులు కాబూల్, తూర్పు ఆఫ్ఘనిస్తాన్‌లోని ఒక మార్కెట్‌పై పాకిస్తాన్ బాంబు దాడి చేసిందని ఆరోపించారు. కానీ పాకిస్తాన్ ఆ బాధ్యతను స్వీకరించలేదు. బలమైన ప్రతిస్పందనను ప్రతిజ్ఞ చేస్తూ.. పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్, పాకిస్తాన్ రక్షణ విషయంలో ఎటువంటి రాజీ ఉండదు, ప్రతి రెచ్చగొట్టే చర్యకు బలమైన, ప్రభావవంతమైన ప్రతిస్పందన ఉంటుందని అన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబాన్ అధికారులు తమ భూమిని ఉగ్రవాద శక్తులు ఉపయోగించుకోవడానికి అనుమతిస్తున్నారని ఆయన ఆరోపించారు.పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య వివాదం చాలా కాలంగా కొనసాగుతోంది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొత్త కాదు. పాకిస్తాన్ తాలిబన్ అని కూడా పిలువబడే తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్తాన్ ( కు ఆఫ్ఘనిస్తాన్ ఆశ్రయం కల్పిస్తోందని పాకిస్తాన్ తరచుగా ఆరోపిస్తోంది, ఇది ఆఫ్ఘన్ తాలిబన్ మాదిరిగానే అదే భావజాలాన్ని అనుసరించే ఉగ్రవాద సంస్థ. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి రెండు వైపులా సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు. ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ మధ్య ఘర్షణలు లేకుంటే విస్తృత ప్రాంతీయ స్థిరత్వానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఖతార్ ఈ భావనను స్పష్టం చేసింది. ఉద్రిక్తతను నివారించడానికి చర్చలు, దౌత్యానికి పిలుపునిచ్చింది. సౌదీ అరేబియా సైతం సంయమనం పాటించాలని సూచించింది. ఇదిలా ఉండగా తాలిబాన్ ప్రభుత్వ విదేశాంగ శాఖ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ ప్రస్తుతం ఎనిమిది రోజుల పర్యటనలో భాగంగా భారత్ లో పర్యటిస్తున్నారు. ఈ సమయంలో ఈ వైమానిక దాడులు నిర్వహించారు. దీనిపై ముత్తాఖీ మాట్లాడుతూ ఆఫ్గాన్ ధైర్యాన్ని పరీక్షించకూడదు ..భారత్ ,పాక్ రెండిటితోను మేము మంచి సంబంధాలు కోరుకుంటున్నాం. ఏకపక్షం ఉండదు అని కూడా ఆయన చెప్పుకోచ్చారు. ఇంతలోనే ఇలా ఆఫ్గానిస్థాన్ పాకిస్తాన్ మధ్య దాడులు జరగడం ప్రారంభమయ్యాయి.

## సరిహద్దుల్లో పటిష్ఠ భద్రత

మొదటిపేజీ తరువాయి..

ఆయుధాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఆధునిక యాంటీ-ఇన్ఫిల్ట్రేషన్ పరికరాలు, డ్రోన్ వ్యతిరేక వ్యవస్థలు, సాంకేతిక పర్యవేక్షణ పరికరాలను బీఎస్ఎఫ్ ఉపయోగిస్తోంది. ఆపరేషన్ సిందూర్ తరువాత మొదటి పండుగ సీజన్ కావడంతో, సరిహద్దు ప్రాంతాల్లో చొరబాట్లు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.మంచు కురిసే ముందు భారత్‌లోకి ఉగ్రవాదులను పాకిస్థాన్ చొరబాటుకు పంపే ప్రయత్నాలు సాధారణమని, అందుకే బీఎస్ఎఫ్ సిబ్బంది అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ వెంబడి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉన్నారని అధికారులు పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్స్ ఎప్పటికప్పుడు సేకరిస్తున్నామని, ఏ పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిబ్బంది సిద్ధంగా ఉండేలా మోహరింపులను మరింత బలోపేతం చేశామని తెలిపారు.పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తున్‌ఖ్వా, బలోచిస్థాన్, పీవోకే ప్రాంతాల్లో కొనసాగుతున్న అంతర్గత కల్లోల పరిస్థితులు సరిహద్దు భద్రతపై ప్రభావం చూపుతున్నాయని బీఎస్ఎఫ్ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీఎస్ఎఫ్ సహా ఇతర భద్రతా సంస్థలు 24 గంటలూ గస్తీ నిర్వహిస్తూ భూభాగం, గగనతలం నుంచి జరిగే చొరబాట్లను ముందుగానే గుర్తించి అడ్డుకునే చర్యలు చేపట్టాయి. భూభాగంపైనే కాకుండా నదుల్లోనూ గస్తీని పెంచారు. అఖ్నూర్ సెక్టార్‌లో చీనాబ్ నదిపై బీఎస్ఎఫ్ సిబ్బంది బోట్లలో పహారా కాస్తున్నారు. నదీ మార్గం ద్వారా చొరబాటు ప్రయత్నాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.మరోవైపు దీపావళి సందర్భంగా దేశ ప్రజలకు బీఎస్ఎఫ్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబాల నుంచి దూరంగా ఉన్నప్పటికీ దేశ సరిహద్దులను రక్షించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ 24 గంటలు గస్తీ కాస్తూ దేశ భద్రత కోసం కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. దేశ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతామన్నారు. సరిహద్దు భద్రత కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో విధులు నిర్వర్తిస్తామన్నారు. దీపావళి సందర్భంగా దేశం మొత్తం ఐక్యంగా, భద్రతగా ఉండాలని మనసారా కోరుకుంటున్నట్లు బీఎస్ఎఫ్ సిబ్బంది తెలిపారు.

## గేట్ గడువు అక్టోబర్ 13కి పొడిగింపు

మొదటిపేజీ తరువాయి..

అక్టోబర్ 9 నుండి అక్టోబర్ 13 వరకు పొడిగించింది. వాస్తవానికి,  సాంకేతిక లోపాల కారణంగా లేదా చివరి నిమిషంలో వెబ్ సైట్‌లో సర్వర్ సమస్య కారణంగా చాలా మంది అభ్యర్థులు ఫారంను నింపలేకపోతున్నారు. అలాంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఆలస్య రుసుము తో ఫారమ్‌ను పూరించడానికి అదనంగా 3 రోజులు సమయం ఇచ్చారు. దీనివల్ల  గేట్ ఆస్పిరెంట్స్ తమ కలను సాకారం చేసుకోవడానికి మరో అవకాశం లభించింది. గేట్ 2026 అప్లికేషన్ ఫారమ్ ఫీజు విషయానికి వస్తే.. మొదట ఎస్సీ, ఎస్టీ, మహిళలా అభ్యర్థులు, దివ్యాంగ అభ్యర్థులకు ఒక్కో పేపర్‌కు రూ. 1000 చెల్లించాలి. ఇతర అభ్యర్థులకు రూ. 2000 ఉండేది. కాని చివరి తేదీ ముగిసిన తర్వాత మరో అవకాశం ఇచ్చారు. కనుక అక్టోబర్ 13 వరకు ఫారమ్ నింపే ఎస్సీ, ఎస్టీ, మహిళలు, దివ్యాంగ అభ్యర్థులు లేటు ఫీజుతో రూ. 1500 మరియు, ఇతర కేటగిరీల అభ్యర్థులు రూ. 2500 ఆలస్య రుసుము చెల్లించాలని తెలిపారు.  ప్రపంచంలోనే అత్యంత కష్టమైన పరీక్షలలో గేట్ ఎగ్జామ్ ఒకటి. దీని కోసం లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుని పరీక్ష రాసిన క్వాలిఫై అయ్యేవారు చాలా తక్కువగా ఉంటారు. అయితే గేట్ లో మంచి స్కోరు వస్తే అది ఉద్యోగాలలో కూడా పనికొస్తుంది.

# ఎస్సారెస్పీ 2కి దామోదర్ రెడ్డి పేరు

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ జెండాను అగ్రస్థానంలో ఉంచారు. గోదావరి జలాలను ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు తీసుకురావడానికి ఆయన పోరాటం మరువలేనిది.ఎస్ఆర్ఎస్పీ ద్వారా జీవించారు. చివరి శ్వాస కూడా కాంగ్రెస్ జెండాతోనే విడిచారు. జోడెద్దుల్లా రాంరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి కలిసి కాంగ్రెస్ పార్టీని నల్గొండలో నిలబెట్టారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణంపై సోనియా గాంధీ,



గోదావరి నీళ్లను నల్గొండ జిల్లాకు తెచ్చే ప్రయత్నంలో దామన్న వహించిన పాత్ర కీలకం. అప్పటి చంద్రబాబు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ 2 ప్రారంభానికి ఆయన ఎంతగానో కృషి చేశారు. సూర్యాపేట కేంద్రంగా పనిచేసినా, తుంగతుర్తి నియోజకవర్గంలోని కార్యకర్తలకు దామన్న పెద్ద అండగా నిలిచారు. ఆయన సేవల ఫలితంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ 50 వేల మెజారిటీతో గెలిచారు. ఆయనను "టైగర్ దామన్న"గా సంబోధించడం ఆయన త్యాగానికి, ధైర్యానికి ఇచ్చిన గుర్తింపు.రాంరెడ్డి దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై అమితమైన ప్రేమతో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తీవ్ర సంతాపం తెలియజేశారు. రాహుల్ గాంధీ స్వయంగా రాంరెడ్డి కుమారుడు సర్వోత్తంకు సంతాప లేఖ రాసి, భవిష్యత్తులో రాజకీయంగా కుటుంబానికి పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతల సూచన మేరకు ఎస్ఆర్ఎస్పీ స్టేజ్%-%2 ప్రాజెక్టుకు "ఆర్డీఆర్ ఎస్ఆర్ఎస్పీ" అని రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ నిర్ణయానికి సంబంధించి 24 గంటల్లో జీవో కూడా జారీ చేస్తాం. రాంరెడ్డి దామోదర్ రెడ్డి లాంటి నాయకులు రాజకీయాల్లో అరుదు.

## మద్యం టెండర్లకు స్పందన కరువు

తెలంగాణలో మద్యం దుకాణాల టెండర్లకు స్పందన కరువైంది. గతంలో వేల సంఖ్యలో అప్లికేషన్లు రాగా.. ఇప్పుడు వందలు కూడా దాటని పరిస్థితి.  ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2023లో 8 వేల 128 అప్లికేషన్లు రాగా.. ఈసారి ఇప్పటివరకు వచ్చింది 278 అప్లికేషన్స్ మాత్రమే. వనపర్తి జిల్లాలో 36 దుకాణాలకు 20 మంది మాత్రమే టెండర్ వేశారు. 25 దుకాణాలకు ఒక్కటంటే ఒక్క టెండర్ కూడా దాఖలు కాలేదు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 287 షాపులకు గాను 315 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గతేడాది ఇదే జిల్లాలో 10 వేల 734 మంది టెండర్ వేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 243 వైన్ షాపులకు ఇప్పటివరకు 411 దరఖాస్తులు వచ్చాయి. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి.

మద్యం షాపులకు ఈ నెల 30తో గడువు ముగియనుండడంతో గత నెల 25న ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ నెల 18వరకు టెండర్లకు గడువు. ఈ నెల 23న మద్యం షాపులకు డ్రా తీయనున్నారు. అంటే.. టెండర్లకు కేవలం ఐదు రోజులే సమయం ఉంది. అయినప్పటికీ వ్యాపారులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. టెండర్లకు ఇంకా ఐదు రోజులే గడువు మిగిలి ఉండడంతో టెండర్ల సంఖ్య పెంచేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. మంచి రోజు, తిథిల పేరుతో ఎక్సైజ్ సిబ్బంది వాట్సప్ స్టేటస్‌లు పెడుతున్నారు.

# తెలంగాణలో నిర్మాణ రంగం పరుగులు..

మొదటిపేజీ తరువాయి..

70 శాతంగా నమోదయ్యింది. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుదేలయ్యిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న వారికి ధీటైన సమాధానాలు' అని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.  సెప్టెంబరులో కోటి రూపాయలకు పైన విలువైన ఆస్తుల రిజిస్ట్రేషన్లలో 151 శాతం పెరుగుదల ఉన్నట్లు మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. మొత్తం విక్రయాల్లో విలువ పరంగా వీటి వాటానే 53 శాతంగా ఉన్నట్లు ఆయన గుర్తు చేశారు.  "భారత్ లో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది రియల్ ఎస్టేట్ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు. అయితే... అభివృద్ధి చెందిన దేశాల జీడీపీలో స్థిరాస్తి రంగ వాటా సగటున 10 శాతం 15 శాతం కాగా.. చైనాలో అత్యధికంగా 23 శాతం నుంచి 25 శాతం వరకు చేరుకుంది. మన దేశంలో ఇది 6 శాతం నుంచి 8 శాతమే. ఇది మరింత పెరగాల్సిన అవసరముంది" అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

"ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రో ఫేజ్ %-% 2, భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ సుందరీకరణ, రీజినల్ రింగ్ రోడ్డు తదితర ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రూపురేఖలు మారిపోనున్నాయి. డిసెంబర్ నాటికి 'ఫ్యూచర్ సిటీ'లో జోనలైజేషన్ ప్రక్రియను పట్టలెక్కించాలనే పట్టుదలతో ఉన్నాం. అక్కడే 200 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్న ఏఐ సిటీకి రెండు, మూడు నెలల్లోనే భూమి పూజ చేయబోతున్నాం" అని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నారెడ్కో తెలంగాణ ప్రతినిధులు విజయసాయి మేక, కాళీ ప్రసాద్ దామెర, డా.లయన్ కిరణ్, కె.శ్రీధర్ రెడ్డి, ఆర్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో పథ సంచలన్

ఆకట్టుకున్నారు.  బండి సంజయ్‌తో పాటు రాష్ట్రీయ స్వయం సేవక్ రూట్ మార్చ్‌లో ఆయన కుమారుడు బండి సాయి సుముఖ్ పాల్గొన్నారు. కరీంనగర్‌లో %=ూా% కార్యకర్తగా బండి సంజయ్ జీవితం ప్రారంభమైంది. చదువుకునే సమయంలో రాంనగర్ బస్తీలో ముఖ్య శిక్షక్‌గా కొనసాగారు.  పథ సంచలన్ సమారోప్ కార్యక్రమంలో బండి సంజయ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అక్కడి జనాలంతా ఆయనను ఆసక్తిగా తిలకించారు. 7 తరగతిలో బాల స్వయం సేవక్‌గా చేరి ఆనాటి నుండి ఈరోజు వరకు ఎత్తిన కాషాయ ధ్వజం దించకుండా భుజాన మోస్తూ.. భరతమాత సేవలో తరిస్తుండడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తూ ఈ శరీరం ఉన్నంతవరకు భరతమాత పరమ వైభవ స్థితి కోసం నేను ఎంచుకున్న మార్గం ఎంత కఠినమైనప్పటికీ భరతమాత పాదాల సేవ విడువను అని తెలియజేస్తూ.. ఈరోజు సంఘ శక్తిని చాటుటకు గణవేషధారినై పథసంచలన్ లో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానంటూ బండి సంజయ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.


# పారిశుద్ధ్యమ నీ చిరునామా ఎక్కడ?



వాంకిడి, అక్టోబర్12(ప్రజాజ్యోతి) : వాంకిడి మండల కేంద్రంలోని గత మూడు మాసాల నుండి విష జరాలతో ఆసుపత్రిపాలవుతున్న చిన్నారులను చూస్తే ఆశ్చర్యం కలకేస్తుంది?.. గత మూడు మాసాల నుండి ఇందిరా నగర్ కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టక, మురుగు నీరు ఇళ్లల్లో చేరి, ఆసుపత్రిపాలవుతున్న చిన్నారులను చూస్తే, స్థానిక సిబ్బంది, ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారో. అర్థమవుతుంది, పలుమార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి ఫోన్ ద్వారా తెలియజేసిన, స్పందన లేకపోవడంతో, రోజువారీగా చిన్నారులు విష జరాలతో ఆసుపత్రులకు పాలవుతున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధ పనులు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు, లేనియెడల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపడతామని కాలనీ వాసులు వాపోతున్నారు.

- విష జరాలతో ఆస్పత్రి పాలవుతున్న చిన్నారులు. పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది.
- మూడు మాసాల నుండి కానరాని గ్రామపంచాయతీ సిబ్బంది.
- మమ్ముల్ని గుర్తిస్తారా ?.
- టాక్స్‌ల పేరుతో బాదిస్తారా ?....

## గులాబ్ సింగ్ ఫిలిం సిటీ యజమాని గులాబ్ సింగ్‌కు పితృ వియోగం



ఆదిలాబాద్ టౌన్ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ సమీపంలో ఉన్న గులాబ్ సింగ్ ఫిలిం సిటీ యజమాని గులాబ్ సింగ్ తండ్రి జ్యోద్ రాజ్ (87) అనారోగ్యంతో తన స్వగృహం ద్వారక నగర్లో ఆదివారం మధ్యాహ్నం ఉదయం తుది శ్వాస విడిచారు. అయన ఆదిలాబాద్ జిల్లాలో ఎంపీడీవోగా, జెడ్పి సీఈఓగా పనిచేసారు. 20 సంవత్సరాల క్రితం ఉద్యోగ విరమణ పొందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఆయన మరణం పట్ల పలువురు నాయకులు అధికారులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మొదటి కుమారుడు గులాబ్ సింగ్ తెలియజేస్తూ మా నాన్న గారి అంత్యక్రియలు సోమవారం ఉదయం 10. 30 నిమిషాలకి గులాబ్ సింగ్ ఫిలిం సిటీ చింతగూడ లో జరుపబడును అని వెల్లడించారు.

## ఖానాపూర్‌లో నేడు నూతన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎంపిక పట్ల సమావేశం

- ఖానాపూర్,కడెం పెంబి దస్తురాబాద్ మండలాల శ్రేణుల హాజరు
- పాల్గొననున్న ఏఐసిసి పరిశీలకులు
- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి



ఖానాపూర్ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుని ఎంపిక పట్ల ప్రత్యేక సమావేశం నేడు మధ్యాహ్నం 2 గంటల 30 లకు పట్టణంలోని జే.కె.ఫంక్షన్ హాల్లో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామని ఖానాపూర్ శాసనసభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు దీనికి నియోజకవర్గంలోని పాతతాలూకా, ఖానాపూర్, పెంబి, కడెం, దస్తురాబాద్ నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి పరిశీలకులు అజయ్ సింగ్ పిసిసి పరిశీలకులు ఎంపీ శ్రీ అనిల్ కుమార్ యాదవ్ మిద్దెల జితేందర్ నిర్మల్ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్ రాంభూపాల్ రావత్ ధనవతి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు హాజరవుతారని ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బొజ్జు కోరారు.

## దస్నాపూర్‌లో వైభవంగా బతుకమ్మ నిమజ్జనం...





అదిలాబాద్ టాన్ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) : అదిలాబాద్ పట్టణంలోని దస్నాపూర్ లో శనివారం సాయంత్రం మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ నిమజ్జనం చేశారు. మహిళలు చిన్నారులు పూలను సేకరించి బతుకమ్మను అందంగా తీర్చిదిద్దారు. డప్పులు, మేళ తాళాల మధ్య బతుకమ్మలను చేతబట్టి లయబద్ధంగా బతుకమ్మ పాటలు కోలాటాలు చప్పట్లతో ఆనందోత్సవాల మధ్య ముందుకు సాగారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలతో మహిళలు కొలలు వేశారు. స్థానిక వాగులో నిమజ్జనం చేశారు. అనంతరం వారి వెంట తెచ్చుకున్న సద్ది మూటలను ఒకరికి ఒకరు పంచుకుంటూ ఆనందంగా ప్రసాదాలు స్వీకరించారు.

## కరీంనగర్ మారతాన్ 21 కిలోమీటర్ల రన్నింగ్‌లో విజేత డాక్టర్ కిరణ్ కుమార్




ఖానాపూర్ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) : కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మారతాన్ 21 కిలోమీటర్ల రన్నింగ్ పోటీల్లో నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రాంతం నుండి 21 మంది రన్నర్లు పాల్గొన్నారు ఇందులో ఉత్తమ ప్రతిభను కనబరిచిన డాక్టర్ కిరణ్ కుమార్ విజేతగా నిలిచి 3వ స్థానం సాధించారు. ఈ మేరకు ఆ సంస్థ తరఫున అవార్డు షీల్డ్ ను అందు కున్నారు. ఇందులో ఖానాపూర్ ప్రాంత రన్నర్స్ నువ్వుల రాజేందర్ వెంకట్ రాములు రాపల్లి రాజు భాశెట్టి శివ లోకిని మహేష్ బాను బక్కి మహేష్ జెండారం శంకర్ రామ్ చరణ్ పరమే శ్రీనివాస్ ముషారఫ్ పెద్ద మల్లేష్ ఎల్లయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు ఈ రన్నింగ్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన డాక్టర్ కిరణ్ కుమార్ నిర్మల్ జిల్లాతో పాటు ఖానాపూర్ ప్రాంతవాసులు డాక్టర్లు శ్రేయోభిలాషులు మిత్రబృందం అభినందించారు.



# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ...

### పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిరసన



మంచిర్యాల, 12,అక్టోబర్ (ప్రజాజ్యోతి) : మంచిర్యాల ఐబి చౌరస్తాలో మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన ఆదివారం తెలియజేశారు ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా కూడా మెజార్టీ సంఖ్యాకులైన బీసీలకు దక్కాల్సిన హక్కులు, రాజ్యాధికారంలో వాటా రాకుండా పోవడం వల్ల బీసీలు వెనుకబాటుకు గురవుతున్నారన్నారు. ఈ రాష్ట్రంలో అనేక రకాలైన బీసీ ఉద్యమాల ఫలితంగా కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ ప్రజలందరికీ హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఈ రాష్ట్రంలోని బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో 9 ను తీసుకురావడం జరిగిందని, ఆ మేరకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ముందుకు పోతున్న తరుణంలో అగ్రవర్ణాలైన రెడ్డి జాగృతి పేరుతో బీసీలకు రిజర్వేషన్ల కల్పిస్తు ఇచ్చిన జీవోకు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్లడం జరిగిందని అన్నారు. హైకోర్టులో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లు ఆపుతూ స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఆపడం జరిగిందని, ఈ తీర్పు పట్ల మెజార్టీ బీసీ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా కోర్టు తీర్పు ఉన్నదన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్, టీఆర్ఎస్, బిజెపి, పార్టీలు బీసీ వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడంలో ఒక్క తాను ముక్కలేనని నిరూపించుకున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా 10 శాతం కూడా లేని అగ్రవర్ణాలకు ఈడబ్ల్యుసి రిజర్వేషన్ల పేరుతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 55 నుంచి 60 శాతంగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కూడా వ్యతిరేకించడం బాధాకరమైన విషయమన్నారు. ఇకనైనా బీసీలకు దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్ల కోసం తమిళనాడు రాష్ట్రం లో మాదిరిగా రాజ్యాంగం లోని ఆర్టికల్ 9 వ షెడ్యూల్ లో పొందు పరిచి పార్లమెంట్ లో బిల్ ఆమోదం పొందే విధంగా రాష్ట్రం లో అన్ని రాజకీయ పార్టీలు కృషి చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల కు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పై రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు ఒత్తిడి తేవాలని ఈ సందర్భంగా కోరారు. బీసీ రిజర్వేషన్ల పట్ల స్థానుకూలంగా లేని రాజకీయ పార్టీలను రాబోయే అన్ని ఎన్నికలలో మా ఓట్లు మేమే వేసుకొని అగ్రవర్ణాల రాజకీయ పార్టీలకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. తెలంగాణ జాతిపిత స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో బీసీలకు దక్కల్సిన 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాలతో పాటు పద్మశాలీలు కూడా పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు మరియు బీసీ సంఘాల నాయకులు గజెల్లి వెంకటయ్య, నాయకులు చెలిమెల అంజయ్య, అంకం సతీష్, జే.శ్రీనివాస్, చంద్రగిరి చంద్రమౌళి, కే బిక్షపతి, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని రేసులో ఖానాపూర్ ప్రాంతవాసులు



ఖానాపూర్ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) : అధికార కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఆదేశాల మేరకు కొత్త జిల్లా పార్టీ అధ్యక్షులు ఎంపిక తో నిర్మల్ జిల్లాకు చెందిన అధ్యక్ష పదవికి ఖానాపూర్ కడం మండల ప్రాంతవాసులు పోటీలో నిలబడేందుకు ఇప్పటికే నామినేషన్ దాఖలు చేశారు ప్రస్తుతం జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న కూచాడ శ్రీహరి రావు స్థానంలో ఎంపిక జరుగుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి అయితే నిర్మల్ జిల్లాలో నిర్మల్ ఖానాపూర్ ముదోల నియోజక వర్గాలున్నాయి ఇందులో నిర్మల్ ముధోల్ బిజెపి శాసనసభ్యులుగా గెలవగా ఖానాపూర్ రిజర్వుడు నియోజకవర్గంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే గా గెలిచి బొజ్జు పటేల్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా కూడా కొనసాగుతున్నారు అయితే ఖానాపూర్ మండలం లొ మస్కాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రస్తుత మండల పార్టీ అధ్యక్షులు దొనికేని దయానంద్ పట్టణానికి చెందిన మరో సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం తో పాటు కడెం మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సతీష్ రెడ్డిలు అధ్యక్షుల రేసులో ఉన్నారు ప్రస్తుతం ఖానాపూర్ నియోజకవర్గంలో 8 మండలాలు ఉండగా ఖానాపూర్ కడెం పెంబి దాస్తురా బాద్ నిర్మల్ జిల్లాకు జన్నారం మండలం మంచిర్యాల జిల్లాకు పోగా ఉట్నూర్ ఇంద్రవెల్లి సిరికొండ మండలాలు అదిలాబాద్ జిల్లా కు ఇలా మూడు జిల్లాలకు చెందిన నియోజకవర్గంగా ఇమిడి ఉంది నిర్మల్ జిల్లాలో సారంగాపూర్ మండల మాజీ జెడ్పిటిసి జిల్లా ఫోరం అధ్యక్షులు సీనియర్ నాయకులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి నిర్మల్‌కు చెందిన మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి పాద సుదర్శన్ అప్పల గణేష్ చక్రవర్తి ప్రస్తుత జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లు ఉండగా ముధోల్ నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జట్టు అశోక్ తదితరులు పోటీకి సిద్ధపడుతున్నారు అయితే ఇందులో పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి విట్టల్ రెడ్డి లమద్యే ఉంటుందని ఒకవేళ శ్రీహరిరావును తిరిగి కొనసాగించే అవకాశాలు కూడా లేకపోలేదని పార్టీ వర్గాలు గుసగుసలాడుతున్నారు.

**ఖానాపూర్‌కు జిల్లా పదవి దక్కేనా ?**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ పార్లమెంట్లో..** ఒకే ఒక్క అధికార పార్టీ ఎమ్మెల్యే ఖానాపూర్ బొజ్జు పటేల్ కాగా ఈ నియోజక వర్గానికి ఈ పదవి దక్కేనా అని పలువురు పరిశీలకులు చర్చిస్తున్నారు జిల్లా కేంద్రంలో బిజెపి ఎమ్మెల్యే పగా వేయగా జిల్లాలో మరో నియోజకవర్గ ఐనమైన ముధోల్ లో సైతం బిజెపి ఎమ్మెల్యే ఉన్నారు గతంలో నిర్మల్ నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి జిల్లా అధ్యక్షుడు పదవి కొనసాగించినందున ముధోల్ నియోజకవర్గానికి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని అక్కడి కాంగ్రెస్ శ్రేణులు అధిష్టానాన్ని కోరుతున్నట్లు తెలుస్తోంది ఇది ఇలా ఉండగా అధికార పార్టీ ఎమ్మెల్యే ఖానాపూర్ నియోజకవర్గం లొ ఉన్న ఇక్కడి నుండి జిల్లా అధ్యక్ష పదవి ఆశించడంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అండదండలు ఉన్నాయా లేక జిల్లాలో గల సీనియర్ నాయకులంతా అధ్యక్ష పదవికి అరులన్న అధిష్టానం పిలుపుమేరకు ఖానాపూర్ ప్రాంతవాసులు జిల్లా పదవికి దరఖాస్తు చేసుకున్నారా అనేది అంతు పట్టడం లేదు.

**అధికార పార్టీ ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లో అధ్యక్ష పదవి :** వరిస్తుందా లేక ఖానాపూర్ ఎమ్మెల్యే చొరవతో ఖానాపూర్ వాసులకు పదవి దక్కుతుందా వేచి చూడాల్సిందే నని పలువురు భావిస్తున్నారు దీనికి ఖానాపూర్ ఎమ్మెల్యే ఎలాంటి నిర్ణయాలు తీసుకొని అధిష్టానాన్ని ఖానాపూర్ ప్రాంత వాసుల్ని ఏ రకంగా తృప్తి పరచనున్నారు వేచి చూడాల్సిందే.

# నూతన మద్యం పాలసీ

### 2025 - 2027 షాపుల కేటా యింపులో రిజర్వేషన్ సౌకర్యం




ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 12, (ప్రజాజ్యోతి) : నూతన మద్యం పాలసీని 2025 - 27 సంవత్సరానికి అమలు చేస్తున్నారు. ఈ నూ తన మద్యం పాలసీలో ప్రత్యేక రిజర్వేషన్ లను అమలు చే స్తున్నారు. రిజర్వేషన్ ల వారీ గా ఈ మద్యం షాపులను కే టాయించనున్నారు. నిర్మల్ జిల్లాలోని 47 మద్యం దుకాణా లలో 09 (తొమ్మిది) దుకాణాల కు రిజర్వేషన్ చేశారు. గౌడ కులస్తులకు 03, ఎస్సీలకు 05, ఎస్టీలకు 01 చొప్పున షాపుల ను కేటాయింపు చేశారు.

**వివరాలు ఇలా ఉన్నాయి :** నర్సాపూర్ (జి) షాపు నం 2 ను గిరిజనులకు కేటాయించారు. ఎస్సీ లకు సోన్ లోని షాప్ నం 2 ను, సారంగాపూర్ లోని షాప్ నంబర్ 1, కడెం లోని షా ప్ నంబర్ 1, బైంసా మున్సిపా లిటీలోని షాప్ నంబర్ 5, తా నూర్ లోని మద్యం దుకాణా లు కేటాయించారు. గౌడ కుల స్తులకు నిర్మల్ మున్సిపల్‌లోని షాప్ నంబర్ వన్1, పెంబీ గ్రామ మద్యం షాపు, కుబీర్ లోని షాప్ నంబర్ 1,ను కేటా యించారు.రిజర్వేషన్ కేటగిరీ లో అప్లయ్ చేసేవారు తెలం గాణ ప్రభుత్వంచే జారి చేసిన కుల ధృవీకరణ పత్రం జత చేయాలి. ప్రస్తుతం కులధృవీ కరణ పత్రంలేని వారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు. ఎక్సైజ్ అధికారీ కార్యాలయంలో ఉన్న అండర్టేకింగ్ జత చేయాలి. త ర్వాత కుల ధృవీకరణ పత్రం నవంబర్ 15 లోగా సమర్పిం చాలి. రిజర్వేషన్ కేటగిరీ లో అప్లయ్ చేసేవారు దరఖాస్తు లు దాఖలు చేయాలని అబ్దు ల్ రజాక్, నిర్మల్ జిల్లా ప్రొ హి బిషన్ అండ్ ఎక్సైజ్ అధికారీ అబ్దుల్ రజాక్ తెలిపారు. దర ఖాస్తులను జిల్లా కార్యాలయం లో ఉచితంగా ఇస్తామని తెలి పారు.దరఖాస్తులను అక్టోబరు 18 వరకుస్వీకరణకు గడువు ఉందని అన్నారు.అక్టోబరు 23న మద్యం దుకాణాల ద రఖాస్తులను లాటరీపద్ధతి లో డ్రా ద్వారా ఎంపిక చేస్తారు. జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో ఎంపిక చేస్తారు.ప్రతి దరఖా స్తుకు ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు, మూడు (3) కలర్ పా స్పోర్ట్ సైజ్ ఫోటో లు జత చే యాలి. ప్రతి దరఖాస్తు వెంబడి రూ.3,00,000/- (మూడు లక్ష లు) దరఖాస్తు రుసుంగా నాన్ రిఫండబుల్ ఫీ చెల్లించాలి.ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన వేయ డాని అవకాశం ఉంటుంది. ఒకరు ఎన్ని మద్యం దుకాణా లకైనా దరఖాస్తులను వేయ డానికి అవకాశంకల్పించారు. డిడి లేదా చలాన్లను "జిల్లా ప్రొ హిబిషన్, ఏక్సైజ్ అధికారి, నిర్మల్ పేరు మీద లేదా ప్రొహిబిషన్ ఐడ ఎక్సైజ్ తెలం గాణ హైదరాబాద్ కమిషనర్ పేరున తీయాల్సి ఉంటుంది.

**దరఖాస్తు ఫారాలను జిల్లా ప్రొ హిబిషన్, ఏక్సైజ్-అధికారి :** నిర్మల్, 2వ అంతస్తు. రూం నెం.13 లోని, ఐడిఓసి, కలెక్టరే ట్, నిర్మల్ లొ దాఖలు చేయా లని ఒక ప్రకటన లొ తెలిపా రు.మరిన్ని వివరాలు తెలుసు కోవడానికి ఈ దిగువ ఫోన్ నంబర్లకు సంప్రదించాలని తెలి పారు.ఎండి అబ్దుల్ రజాక్ ఎక్సైజ్ సూపరిన్ టెండెంట్ డిపి అండ్ ఈవో నిర్మల్ 8712658774, నజీర్ హుస్సే న్ సీఐ బైంసా8712658790, ఎన్ రాఘవ స్వామి సిఐ నిర్మ ల్ 871265 8791లను సంప్ర దించాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి అవార్డు పొందిన మండల వాసికి సన్మానం



జన్నారం,అక్టోబర్12(ప్రజాజ్యోతి) : జన్నారం మండల కేంద్రానికి చెందిన టీజిఎస్ ఆర్టిసిలో పనిచేసి పదవి విరమణ పొందిన షబ్బీర్ పాష సామాజిక సేవలను గుర్తించి హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో పాన్ ఇండియా సోషియే కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అవార్డు పొందిన సందర్భంగా ఆదివారం రోజున ఆయనను పలువురు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్నారం మండల చెందిన షబ్బీర్ పాష రాష్ట్ర స్థాయి అవార్డు పొందడం మండలానికే గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ ఫసి ఉల్లా, మాజీ ఎంపీటీసీ ఎండీ రియాజుద్దీన్, గుర్రం మోహన్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ లకావత్ తిరుపతి, పోనకల్ మాజీ ఉపసర్పంచ్ మోసిన్ ఖాన్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ రజాక్, బాలరాజు, బశరథ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## పిఎల్ఆర్ బోనస్ (దీపావళి) త్వరగా ఇప్పించాలి

– హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్




మంచిర్యాల, 12, అక్టోబర్ (ప్రజాజ్యోతి) : సింగరేణి కార్మికులకు పిఎల్ ఆర్ బోనస్ లక్ష మూడు వేల రూపాయలు ఒప్పించడం జరిగింది కానీ నేటి వరకు దీపావళి పండుగ దగ్గరికి వస్తున్న సందర్భంగా కార్మికులకు వాటి గురించి ఇప్పటివరకు ఏఐటీయూసీ,ఐ ఎన్టి యుసి సంఘాలు, యాజమాన్యం కూడా ఇంతవరకు కూడా నోరు మెదపకుండా చూస్తున్నారని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ఆరోపించారు. ఆదివారం శ్రీరాంపూర్ లో ఆయన మాట్లాడుతూ,దసరా పండుగ మార్పు అంశంలో కూడా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు పూర్తిగా విఫలం అయ్యాయని విమర్శించారు. సింగరేణి యాజమాన్యానికి హెచ్ఎంఎస్ కార్మికుల పక్షాన ఒకటే దీపావళి బోనస్ డబ్బు లు తేదీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డికి సర్జరీ కావడం వల్ల ఆయనను పరామర్శించడానికి జెబిసిసిఐ సభ్యులు హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ శ్రీరాంపూర్‌కు వచ్చి పరామ ర్శించారు. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ పొనగంటి అశోక్ కుమార్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ దుర్గం లక్ష్మణ్, ఆర్జీ వన్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్, సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్

రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా కే శ్రీనివాస్ చారి




ఖానాపూర్ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐదవ మహాసభ సందర్భంగా హైదరాబాదులోని హిమాయత్ నగర్ కేంద్రంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దీనికి నిర్మల్ జిల్లా ఖానాపూర్ కు చెందిన ఫార్మసిస్ట్ కుమారం శ్రీనివాసాచారి మూడవసారి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికై హ్యాట్రిక్ సాధించారు ఏ ఐ టి యు సి అనుబంధ సంస్థ అయిన మెడికల్ రాష్ట్ర అసోసియేషన్ ఐదవ మహాసభ విజయవంతమైన సందర్భంగా కొత్తగా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం ఆనవాయితీ కాగా ఇందులో మూడోసారి ఎంపికైన కే శ్రీనివాస్ చారి నీ నిర్మల్ జిల్లా మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అభినందించారు గత అనేక సంవత్సరాలుగా జిల్లాలో గల మెడికల్ ఎంప్లాయిస్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశలో ముందు వరుసలో ఉన్న చారికి తిరిగి పదవి రావడం సంతోషకరమని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## టీచర్స్ కాలనీ దాదాజినగర్‌లో వైభవంగా బతుకమ్మ నిమజ్జనం...



అదిలాబాద్ టాన్ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) : అదిలాబాద్ పట్టణం లోని టీచర్స్ కాలనీ దాదాజీ నగర్‌లో శనివారం సాయంత్రం మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ నిమజ్జనం చేశారు. మహిళలు చిన్నారులు పూలను సేకరించి బతుకమ్మను అందంగా తీర్చిదిద్దారు. డప్పులు, మేళ తాళాల మధ్య బతుకమ్మలను చేతబట్టి లయబద్ధంగా బతుకమ్మ పాటలు కోలాటాలు చప్పట్లతో ఆనందోత్సవాల మధ్య ముందుకు సాగారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలతో మహిళలు కొలలు వేశారు. స్థానిక వాగులో నిమజ్జనం చేశారు. అనంతరం వారి వెంట తెచ్చుకున్న సద్ది మూటలను ఒకరికి ఒకరు పంచుకుంటూ ఆనందంగా ప్రసాదాలు స్వీకరించారు.



# నేడు ప్రజావాణి కార్యక్రమం ఉంటుంది

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల అక్టోబర్ 12(ప్రజా జ్యోతి ప్రతినిధి):** సోమవారం ప్రజావాణి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. ఈనెల13వ, తేదీ(సోమవారం) యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు రద్దు అయినందున ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఈ సోమవారం తమ సమస్యలను లిఖిత పూర్వకంగా ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు.

# టిఫిన్‌లో నీళ్ళ చట్నీ

– హాస్టల్ వార్డెన్‌కు మెమో జారీ చేసిన అడిషనల్ కలెక్టర్

– షెడ్యూల్డ్ తెగలు బాలుర కళాశాల వసతి గృహం

షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహం తనిఖీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్



**మహబూబ్ నగర్ అక్టోబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో షెడ్యూల్డ్ తెగలు బాలుర కళాశాల వసతి గృహం మరియు షెడ్యూల్ కులాలు బాలుర వసతి గృహం, జడ్చర్లలో బాలికల మినీ గురుకులం ను ఆదివారం తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కేంద్రం, మెట్టు గడ్డ లో గల షెడ్యూల్డ్ తెగలు బాలుర కళాశాల వసతి గృహం మరియు వెంకటేశ్వర కాలనీలో ఉన్న షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంను ఆయన తనిఖీ చేశారు. వసతి గృహాలలో టిఫిన్ చేస్తున్న విద్యార్థులతో మాట్లాడారు, టిఫిన్ లొ చట్నీ లో నీరు ఎక్కువ వేసి పలుచగా చేయడం తో హాస్టల్ వార్డెన్ కు మెమో జారీ చేయాలని షెడ్యూల్డ్ కులాలాల అభివృద్ధి అధికారిణి ని ఆదేశించారు.

**జడ్చర్లలో బాలికల మినీ గురుకులం తనిఖీ**

జడ్చర్ల లొ బాలికల మినీ గురుకులంను రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తనిఖీ చేశారు. విద్యార్థుల కు ప్రతి రోజు ఉపయోగించే నిత్యావసర సరకులను, కూరగాయలు, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని అధికారులకు సూచించారు.

## వైభవోపేతంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు





**మల్దకల్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి డివిజన్):** ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా అయిజ ఖండ మల్దకల్ మండల కేంద్రంలో పదసంచాలన్ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.ఈ మార్చ్ స్వయంభుః లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర మొదలై మల్దకల్ పుర వీధులు దశమి కట్ట,పాత యూనియన్ బ్యాంక్,పాత బస్టాండ్,కొత్త బస్టాండ్ గుండా సాగి తిమ్మప్ప స్వామి గుడిని చేరినది.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది సందర్భంగా వక్త విభాగ్ శారీరక్ ప్రముఖ్ భోగరాజు రాము మాట్లాడుతూ,శతాబ్ది సందర్భంగా పంచ పరివర్తనా విషయాలు అయిన సామాజిక సమరసత,కుటుంబ ప్రబోధన్,పర్యావరణం,స్వదేశీ-స్వాభిమానం,పౌర విధుల ఆధారంగా స్వయంసేవకులు సంఘ కార్యాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.దేశం కోసం,ధర్మం కోసం కంకణ బద్దులై పని చేస్తూ భారత దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టేలా ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చెయ్యలనే భావన అందరిలో కలిగించాలని కలసి పని చేసి ఉదారతను చాటుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ పదసంచలన్ లో వివిద గ్రామాల స్వయమ్ సేవకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయానికి 5 లక్షల రూపాయలు విరాళం



**కొల్లాపూర్ అక్టోబర్ 12 ప్రజా జ్యోతి.** ఆర్టీసీ బస్సు డిపో వెనకాల ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ఐదు లక్షల రూపాయలు విరాళం ఇచ్చారు, అయ్యప్ప స్వామి దేవాలయంలో మిగిలి ఉన్న పనులు పూర్తి చేయడానికి. తెలంగాణ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక పురావస్తు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 5 లక్షల రూపాయలును ఆలయ కమిటీ కి ఇచ్చారు. దేవాలయంలో ఉన్న పనులను ఎస్టిమేషన్ వేసి దేవాలయం కమిటీ మొదలుపెట్టారు, కార్యక్రమంలో. కమిటీ అధ్యక్షులు చింతల సాయిబాబా. ప్రధాన కార్యదర్శి తమటం రామన్ గౌడ్. సభ్యులు కోట్ల రాఘువేంద్ర. శ్రీరామ్. పాల్గొన్నారు.

## బొడ్క నాయక్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**కొల్లాపూర్ అక్టోబర్ 12 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ మండలం లచ్చనాయక్ తండా కి చెందిన బొడ్క నాయక్ హైదరాబాద్ సి.ఎన్.ఆర్ క్రిస్టల్ న్యూరో రిహాబిలిటేషన్ సెంటర్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే హాస్పిటల్ కి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ ఉన్నారు.

# అభివృద్ధికి నోచుకోని.. ప్రశాంత్ నగర్ గ్రామపంచాయతీ

– అక్కడ రోడ్లు, బడి, గుడి శిధిలం, ౹మంచినీరు రావాలంటే ఎదురుచూపే?– ఎన్ని ప్రభుత్వాలు మారినా తలరాత మారాలే













**నాగర్ కర్నూల్ అక్టోబర్ 12 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గడిచిన 20 సంవత్సరాల నుండి భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోలేని గ్రామం ఏదైనా ఉందంటే.. అది అచ్చంపేట నియోజక వర్గంలోని అమ్రాబాద్ మండలం ప్రశాంత్ నగర్ గ్రామ పంచాయతీ ఎందుకంటే అక్కడ మొత్తం మాదిగలే సామాజిక వర్గం ఉండేది,అగ్రవర్ణాల వారు డబ్బున్న వ్యక్తులు ఎవరు ఉండరు ఇంకా దళిత బడానేతలకు మా వాడలో ఏం పని అని అదే గ్రామానికి చెందిన బొడ్డు శ్రీకాంత్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇదిలా ఉండగా మా గ్రామంలో పొద్దున లేస్తే పొట్ట చేత పట్టుకొని, కూటికోసం కోటి విద్యలు అన్నట్టుగా జీవనాధారం ఎల్లదీస్తున్న ఒక చిన్న గ్రామం అక్కడ రోడ్డు,బడి,గుడి శిధిలం మిషన్ భగీరథ మంచి నీళ్లు రావాలంటే ఎదురుచూపే మిషన్ భగీరథ నీళ్ళు రావాలంటే తూర్పుకు దండం పెట్టినట్టే చౌక ధరల దుకాణానికి రెండు కిలోమీటర్ల నడక మార్గమే కర్మ బాగోలేక ఆరోగ్య సమస్యలు తలెత్తితే కంటికి దగ్గర కాలికి దూరమే అన్నటు వుంది పరిస్తితి మా గ్రామానికి ఇంత గండమా దారి చూపే నాధుడే లేడా ఎదురుచూపలు తప్ప చేసేదేమీ లేదు ఎందుకు లేదు ఉండొచ్చు కాకపోతే "వడ్డించేవాడు మనవాడు అయితే మనం చివరి బంతిలో కూర్చున్న అన్ని మన కంచాన చేరుతాయి అనే సామతను గుర్తు చేసుకుంటున్నాం" ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్యేలు ఎంపీలు దళితులే కాగా ప్రస్తుతానికి ముఖ్యమంత్రి సైతం ఇదే నియోజకవర్గానికి వ్యక్తే "పేరు పెద్ద ఊరు దిబ్బ" అన్నట్లుగా ఎంతమంది ఉంటే ఏమి లాభం అభివృద్ధికి నోచుకోలేని గ్రహణం పట్టిన గ్రామం ఆ గ్రహణం ఎప్పుడు వీడుతుందో ఏమో అని ఎదురుచూపులు మా దళితవాడ నుండి మా ఎమ్మెల్యే ఎంపీ ముఖ్యమంత్రి ఇకనైనా మా గ్రామాని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తారని ఆశిస్తు ప్రజా ప్రతినిధులు ఎవ్వరు మా గ్రామ అభివృద్ధిని పట్టించుకోకపోతే జరగబోయే పంచాయతీ ఎలక్షన్ బైకాట్ చేస్తామని తెలుపుతూ గ్రామస్తులు వ్యాఖ్యానించారు కార్యక్రమంలో ఎం, ఎస్,ఎఫ్,జిల్లా అధ్యక్షుడు కొయ్యల భరత్ కుమార్ బాబు జగ్జీవన్ రామ్ యూత్ నాయకులు శేఖర్, సంపత్ , చింటూ, గణేష్, చంటి, శివ, ఉదయ్, శ్రావణ్ తదితరులు ఉన్నారు

# డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకోండి

ఎఐసీసీ పరిశీలకుడు నారాయణ స్వామి




**మహబూబ్ నగర్ అక్టోబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం అభిప్రాయాలు సేకరించేందుకు మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చామని ఆసక్తి గల వారు ఎవరైనా డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకోవచ్చు అని ఎఐసిసి పరిశీలకుడు ఎమ్మెల్సీ నారాయణ స్వామి తెలిపారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తో కలిసి పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మూడురోజుల పాటు అందుబాటులో ఉంటానని నియోజకవర్గాల వారిగా, బ్లాక్ వారిగా నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి ఈ నెల 22 న ఎఐసిసి కి నివేదిక అందిస్తామని ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 20 వ తేదీ వరకు ఇవ్వాలని ఆయన సూచించారు. దరఖాస్తులను ప్రతి జిల్లా నుంచి 6 మంది పేర్లను ఎఐసిసి కి పంపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి అబ్జర్వర్స్ గణేష్, బెట్టు సాయి, ఉజ్మ షాకీర్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, జహీర్ అక్తర్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ సుధాకర్ రెడ్డి, జీవన్ రెడ్డి , వినోద్ కుమార్, మారేపల్లి సురేందర్ రెడ్డి, ఎన్ పి వెంకటేష్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వసంత, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సిజె బెనహర్, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ఐఎన్టీయుసి రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 37 ఏళ్ల ఆత్మీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

– దామరగిద్ద జడ్పిహెచ్ఎస్ 1987 -88 పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక



**దామరగిద్ద అక్టోబర్ 12(ప్రజాజ్యోతి):** దామరగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987 -88 లో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 37 ఏళ్ల తర్వాత ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కలుసుకున్నారు. కార్యక్రమానికి విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ, సరస్వతి మాత చిత్రపటాలకు పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఒకరినొకరు తమ జీవిత అనుభవాలు..పాఠశాల స్థాయి నాటి జ్ఞాపకాలను వేదిక నుంచి పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గురువులు మాట్లాడుతూ తమ పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలను నేర్పించాలన్నారు. ఎన్ని అవరోధాలు వచ్చినా చదువు విషయంలో ఎవరు కూడా వెనకడుగు వేయవద్దన్నారు. చదివే అన్నింటికీ మూలాధారమని పేర్కొన్నారు. గురువులకి తమ శిష్యులు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే గురువు కు అసలైన విలువ ఇచ్చినట్టు అని అభివర్ణించారు. తమ విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. అనంతరం 1987 -88 లో పదో తరగతి పూర్తి చేసుకున్న దామరగిద్ద జడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల పిల్లలు మీనాక్షి విజయలక్ష్మి పద్మ లను ఎంబిబిఎస్ సీట్లు సాధించడంతో కార్యక్రమంలో భాగంగా శాలువా తో ఘనంగా సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ నరసింహులు గౌడ్ జనార్దన్ రెడ్డి ప్రకాష్ రెడ్డి బి వెంకటేశ్వర్లు కే మొగులప్ప కే శ్రీనివాస్ కే సాయిరెడ్డి కె నర్సప్ప కృష్ణయ్య గౌడ్ శంభు లింగం దామరగిద్ద జడ్పిహెచ్ఎస్ జీహెచ్ఎం సురేష్ తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

– శ్రమకు తగ్గ గౌరవ వేతనం ఇవ్వాలి – రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు




**నాగర్ కర్నూల్ అక్టోబర్ 12( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట గిరిజన ఆశ్రమ పాఠశాల వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అచ్చంపేట పట్టణంలో టీఎన్జీఓ భవనంలో తెలంగాణ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మూడావత్ శంకర్ నాయక్, డైలీవేజ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు భరత్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్, కే ఎన్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు జర్పుల శివ ప్రచండ, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామస్వామి, సిఐటియు టౌన్ ప్రెసిడెంట్ రాములు, పౌర హక్కుల సంఘం జిల్లా నేతలు వెంకటేష్, బీఎస్పీ నియోజకవర్గ నాయకులు కృపానందం, తదితరులు హాజరై ప్రసంగించారుఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీవేజ్ కార్మికులు నేటికీ 31 రోజుల నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ వారి సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వెంటనే ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు.గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకోవడం సరైనది కాదని తమ సమస్యల పరిష్కారం కోసం వినూత్నమైన పద్ధతిలో ప్రభుత్వంపై పోరాటాన్ని మరింత ఉద్యమం ఉధృతం చేయాలని పోరాటాల ద్వారానే తమ హక్కులు సాధ్యం అవుతాయని సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమం కొనసాగించాలనిపిలుపునిచ్చారు. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 64 జీవో తీసుకొస్తే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలకు కోతలు విధించే జీవోను అమలు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారమే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డైలీ వెజ్ వర్కర్స్ 35 సంవత్సరాలుగా ఆశ్రమ పాఠశాల వసతి గృహాల్లో పనిచేస్తున్నారని అట్లాంటి వారికి టైం స్కేల్ అమలు చేస్తూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. డైలీ వేజ్ వర్కర్లు సమ్మె చేస్తే రోజుకు 1000 రూపాయలు ఇచ్చి హాస్టల్లో పనిచేయించుకుంటున్నా ప్రభుత్వ అధికారులు వీరికి వేతనాలు పెంచడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆ వెయ్యి రూపాయలు డైలీ వెజ్ వర్కర్లకు ఇస్తే పని చేయరా అని అన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పర్వతాలు, ప్రజా సంఘాల నాయకులు కార్మిక సంఘాల నాయకులు అంబేద్కర్ రిస్టులు పౌర హక్కుల సంఘం నాయకులు వర్కర్లకు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ డిసిసి అధ్యక్ష పదవికి తౌటం రవీందర్ దరఖాస్తు




**హనుమకొండ, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష స్థానానికి దరఖాస్తులు స్వీకరించడానికి హనుమ కొండ డిసిసి భవన్‌లో విచ్చేసిన ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీ నవజ్యోతి పట్నాయక్ (ఒడిశా) ను కలసి, టీపీసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ తౌటం రవీందర్ తన దరఖాస్తును సమర్పించారు. 1988 సంవత్సరంలో మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా కాంగ్రెస్ రాజకీయ ప్రయాణం ప్రారంభించిన తౌటం రవీందర్, అనంత రం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్య క్షుడు, డిసిసి ప్రధాన కార్యదర్శి, డిసిసి ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ఓబీసీ సెల్ కన్వీనర్, రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ఓబీసీ కోఆర్డినేటర్ వంటి పదవుల్లో పార్టీకి సేవలు అందించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా 37 సంవత్సరాలుగా అంకితభావంతో పార్టీతోనే కొనసాగుతున్నానని ఆయన తెలిపారు. "కన్నతల్లిలాంటి కాంగ్రెస్ పార్టీతో జీవనం ముడిపడి ఉంది. ఎన్నో అవాంతరాలు ఎదురైనా పార్టీని విడిచిపెట్టలేదు. విశ్వాసం, నమ్మకం, అంకితభావంతో పనిచేసిన తమలాంటి వారిని గుర్తించి ఆదరించాలని" ఏఐసీసీ అబ్జర్వర్‌కి తౌటం రవీందర్ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

## జ్ఞానాన్ని బోధించేదే భగవద్గీత

- త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేస్తున్న ఇందు జ్ఞాన వేదిక కమిటీ సభ్యులు





**నడికూడ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా నడికూడ మండల పరిధిలోని దసరా పండుగ పురస్కరించుకొని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి, ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగేశ్వర్లు రచించినటువంటి త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలను మండలంలోని ఆదివారం త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథములో పరిచయ ప్రచార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కమిటీ అధ్యక్షులు తిరుపతి మాట్లాడుతూ, దశ అంటే పది అని, ర అంటే నశింప జెయడం అని అర్థం ఐదు కర్మేంద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలు యోగ మార్గంలో నశింప జే యడం అంటే మొత్తం పది ఇంద్రియాలను జయించడమే దసరా పండగ యొక్క అర్థం అని అందరూ తెలుసుకోవాలని గురువు గ్రంధాలలో వ్రాశారు అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి, సభ్యులు సతీష్ చారి, రమేష్ చారి, గోపికృష్ణ, కుమారస్వామి, రాంబాబు, రామస్వామి, రవీందర్ రెడ్డి, సంతోష్, రాహుల్ చారి, శ్రావణ్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, జ్యోతి, ప్రియాంక, సరిత, పద్మ, చంద్రమ్మ, రాధిక, దివ్య, బిజేష్ రావు, శ్రీదేవి,నక్షత్ర, ఆశ్రిత, అద్వితీయ, జ్ఞాన ప్రచారంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష రేసులో పిప్పాల రాజేందర్




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ అన్నారు. జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్షలకు, అభిప్రాయాలకు న్యాయం చేయాలని, పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా కృషి చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీలో 2008 నుంచి 2014 వరకు యూత్ కాంగ్రెస్ లోపని చేయడం జరిగిందనీ 2021లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులుగా పనిచేసి పార్టీకి సేవలం దించే క్రమంలో నన్ను గుర్తించిన పార్టీ నాకు భూపాలపల్లి కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. పార్టీని గ్రామ స్థాయిలో నుండి జిల్లా స్థాయివరకు మరింత బలోపేతం చేసి, యువత, మహిళలు, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాలను పార్టీలో చేర్చడం ద్వారా మళ్ళీ కాంగ్రెస్ ప్రభావాన్ని నెలకొల్పేందుకు ప్రణాళికా బద్ధంగా పని చేయాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ఈ బాధ్యతను నా మీద వేయాలని కోరుతూ జిల్లా నిబద్ధ కార్య కర్తలు, నాయకులు, మరియు పెద్దల ఆశీర్వాదం కోరుతున్నానని జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయాలనే నా అభ్యర్థిత్వాన్ని ప్రజాస్వామ్య పరంగా పరిశీలించి, తగిన మద్దతును ఇవ్వాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన చెన్నారావుపేట మండల రిపోర్టర్స్



**చెన్నారావుపేట, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం చెన్నారావుపేట మండల ప్రెస్ కమిటీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని కలిసి పరామర్శించారు. దివంగత దొంతి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ సుభాన్, వీరారెడ్డి, రమేష్ యాదవ్, కూస సుదర్శన్, అమృనాయక్, బుచ్చిరెడ్డి, రాజు, రజాకర్, అశోక్, భాస్కర్ పాల్గొన్నారు.

## జిలుగుల గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం

- 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు - ఏఎన్ఎం ఆశా వర్కర్లు ఆధ్వర్యంలో




**ఎల్కతుర్తి అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జీలుగుల గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రామంలోని ఏఎన్ఎం ఆశ వర్కర్ల ఆరోగ్యశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పుట్టినప్పటినుంచి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆరోగ్య సహాయకులు ఏఎన్ఎం ఆశా వర్కర్లు చురుకుగా పాల్గొ న్నారు. చిన్నారులు ఏ ఒక్కరు మిగలకుండా అందరికీ పల్స్ పోలియో చుక్కలు వెయ్యాలని సిబ్బంది తల్లిదం డ్రులను కోరారు శిశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభు త్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు విశేష స్పందన చూపించారు తల్లిదండ్రులు తమ పిల్ల లను ఉదయము నుంచే కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించగా గ్రామస్తులు కూడా స్వచ్ఛందంగా పాల్గొని సహకారం అందించారు. పోలియో నిర్మూలనలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి మిగిలిన పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేయాలనే దిశగా సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు ఆరోగ్యానికి తావు లేకుండా శరీరక దివ్యాంగత్వం రాకుండా చిన్నారుల రక్షణ కోసం ప్రతి తల్లి తండ్రి తప్పనిసరిగా పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయిం చాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రావుల సందీప్ కుమార్, గ్రామ బిల్ కరోబార్ ఎండి. హైమద్ పాష ఏఎన్ఎం రేటా, ఆశా వర్కర్లు పి.పద్మ, ఆరెపల్లి రాధిక, గ్రామ మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని మోడీ ప్రభుత్వం వెంటనే ఆమోదించాలి

బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు డిమాండ్



**నల్లబెల్లి, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి) :** బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ప్రధాన మంత్రి మోడీ ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా. ఉద్యోగ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి చట్టాన్ని ఆమోదించకుండా బీసీ వ్యతిరేక వైఖరితో వ్యవహరించడం వల్లే రాష్ట్రంలో రిజర్వేషన్ల ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని మండల కన్వీనర్లు జక్కుల భగత్, బొడిగె వంశీ, జక్కుల తరుణ్, జక్కుల మణిదీప్, జక్కుల కార్తీక్ లు తెలిపారు. మండల కేంద్రంలోని నల్లబెల్లి బస్టాండ్ ఆవరణలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ, బుట్టంగారి మాధవరెడ్డి హైకోర్టులో వేసిన కేసు ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించిన చట్టాన్ని గవర్నర్ కేంద్రానికి పంపినా, దాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చకుండా మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం కారణంగానే తెలంగాణ బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా పోతున్నాయని మండల నాయకులు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలను కలుపుకొని ఐక్య కార్యాచరణతో బలమైన ఉద్యమాన్ని చేపట్టి, బీసీ రిజర్వేషన్ల చట్టం 9వ షెడ్యూల్‌లో చేరేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, పండుగ తరుణ్, బొడిగే చంద్రకాంత్, ఎలబోయిన హిమవంత్, అల్లె రాంచరణ్, సంగెం సిద్ధూ, గడ్డం రితీష్, జక్కుల భార్గవ్, బన్నీ కళ్యాణ్, తదితర బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు పాల్గొన్నారు.

## సిజేఐ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ చలో ములుగు కలెక్టరేట్ విజయవంతం చేయండి

- ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ



ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ నేటి చలో ములుగు జిల్లా కలెక్టరేట్ విజయవంతం చేయాలని,సిజెఐ బిఆర్ గవాయి పైన దాడి చేసిన వ్యక్తిపై దేశ ద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశఅత్యున్నత న్యాయ స్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న బిఆర్ గవాయిపై దాడి జరగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిఆర్ గవాయి ఒక దళిత బిడ్డ కాబట్టి ఆయనపై జరిగిన దాడిని యావత్తు దేశంలో ఉన్న దళిత సమాజంపై, న్యాయ వ్యవస్థ మీద భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. బిఆర్ గవాయి దళితుడు కాబట్టే దళితులు మమ్మల్ని ఏం చేయలేరనే అహంకారం ఆ దాడి చేసిన లాయర్ లో ఉందని,కాబట్టే కోర్టు హాలు అని చూడకుండా దేశ అత్యున్నత సుప్రీంకోర్టు లో ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నాడని కూడా లెక్క చేయకుండా తన కాలికి ఉన్న బూటును తీసి గవాయిపై విసిరాడని ఇది ముమ్మాటికి దురహంకార చర్య అని అన్నారు. 79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఒక దళితుడు ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తి అవ్వడాన్ని జీర్ణించుకోలేక తప్పుడు కారణాలు చూపిస్తూ ఆ లాయర్ దాడి చేశాడని,దాడి వెనుక కుల అహంకారం కనిపిస్తుందని కుల అహంకారంతో దాడి చేసిన ఆ వ్యక్తిపై దేశద్రోహం కేసు నమోదు చేసి దాడి చేసిన లాయర్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గవాయిపైన జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని దాంట్లో భాగంగా సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తామని,ఈ చలో కలెక్టరేట్ కార్యక్రమంలో ప్రతి దళిత బిడ్డ సంఘాలకు అతీతంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టబోయే నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చి సిజేఐ గవాయికి మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.

## కాకతీయుల గడ్డ స్వర్ణాలకు అడ్డా

- జీవంజి దీప్తికి అభినందనలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి
- బంగారు పతకం సాధించిన పారా అథ్లెట్ జీవంజి దీప్తి కీ అభినందనలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి.





**రాయపర్తి అక్టోబర్ 12, ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందినపారా అథ్లెట్ జీవంజి దీప్తి ఆస్ట్రేలియాలోనీ బ్రిస్బేన్‌లో జరుగుతున్న విర్చూస్ వరల్డ్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ 2025లో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన అథ్లెట్ జీవంజి దీప్తి ఆదివారం జరిగిన ఫైనల్స్ లో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ విషయం తెలుసుకొని పర్వతగిరి మండల ముద్దుబిడ్డ పారా అథ్లెట్ జీవంజి దీప్తి కి మరియు దీప్తి కోచ్,వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియచేసి మరెన్నో పథకాలు సాధించాలని కోరుకుంటూ దేశ నలుమూలల కాకతీయ గడ్డ పై జీవంజి దీప్తి పేరు తార స్థాయి లో నిలవాలి అని జీవంజి దీప్తి కీ హార్దిక శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు దీంతో కల్లెడ గ్రామంలో ఉత్సవ వాతావరణం నెలకొంది.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత



**టేకుమట్ల అక్టోబర్ 12 ప్రజాజ్యోతి :** టేకుమట్ల మండలంలో ఆదివారం తెల్లవారుజామున పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు ఎంపెడు గ్రామం నుండి నగురం గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఉడుత వెంకటేష్, రౌంట్ల అవినాష్ రెడ్డి ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగాఎలాంటి పర్మిషన్ లేకుండా మధ్యాహ్నం సమయంలో ఇసుకను తరలిస్తున్న రామకృష్ణాపూర్(వి) గ్రామానికి చెందిన అప్పని రమేష్ అను వ్యక్తి పై కూడా కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్స్, పర్మిషన్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ట్రాక్టర్ నడిపే డ్రైవర్ బ్లూటూత్, ఇయర్ ఫోన్స్ వాడిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. వారి వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్ష రేసులో ముకిరాల మధువంశీకృష్ణ





**చిట్యాల (ప్రజాజ్యోతి) అక్టోబర్ 12 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని కాంగ్రెస్ కార్య కర్తల ఆకాంక్షలకు అభిప్రాయాలకు న్యాయం చేయాలని పార్టీ బలోపేతా నికి నిస్వార్థంగా కృషి చేయాలన్న సంకల్పంతో అధ్యక్ష పదవిని కోరుతున్నట్లు వివరించారు. ప్రతిపక్షాల ఆరోపణలు తట్టుకొని అన్యాయ కేసులకు గురి అయినప్పటికీ కాంగ్రెస్ జెండా పట్టుకున్న పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా మద్దతుగా నిలిచానని తెలిపారు పార్టీని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేసి యువతను మహిళలను కార్మికులను రైతుల ను చేర్పించడమే ధ్యేయంగా నిర్ణయించుకొని జిల్లా అధ్యక్ష పదవిని కోరడానికి మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ముకిరాల మధువం శ్రీకృష్ణ కోరారు.

## గణేష్ దశదిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**రాయపర్తి అక్టోబర్ 12 ప్రజాజ్యోతి :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన స్వర్గీయ గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి,టీపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం,పణ్య నాయక్ తండాకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షుడు లునవత్ కిషన్ నాయక్ కుమారుడు స్వర్గీయ గణేష్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్ని,చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల ముఖ్య నాయకులు పెండ్లి మహేందర్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, భూక్యసమ్మయ్య, రెంటాల గోవర్ధన్ రెడ్డి, జినుగు రత్నాకర్ రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, ఉల్లెంగుల నర్సయ్య, మూనవత్ రవి నాయక్, ఐరెడ్డిఎల్లారెడ్డి, ఎనగందుల మురళి, చిర్ర మల్లయ్య, కాంచనపల్లి వనజారాణి, చెవ్వ కాశీనాథం, గుగులోతు యాకుబ్, భూక్య గోపాల్, భూక్య రమేష్, ఆంగోతు రాజేందర్, ఆంగోత్ చెక్రు నాయక్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## వల్లభాపూర్ గ్రామంలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

- ప్రతిసారి రెండు చుక్కలు పోలియోపై విజయం



**ఎల్కతుర్తి అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వల్లభాపూర్ గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ప్రతిసారి రెండు చుక్కలు పోలియోపై విజయం అనే నినాదంతో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించడం జరిగింది. గ్రామంలోని గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రం ప్రాథమిక పాఠశాల ప్రాంగణ కేంద్రాలలో ఆరోగ్య శాఖ సిబ్బంది చురుకుగా పనిచేశారు తల్లిదండ్రులు తమ చిన్నారులను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించగా ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి చుక్కలు వేయించని చిన్నారులను గుర్తించి వారికి కూడా టీకాలు అందించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆరోగ్య కార్యకర్తలు పోలియో వ్యాధి నిర్మూలన ప్రాముఖ్యతను వివరించారు. ఆరోగ్య విభాగ అధికారులు మాట్లాడుతూ, ప్రతిసారి రెండు చుక్కలతో మన పిల్లలను పోలియో వ్యాధి నుంచి రక్షించవచ్చు దేశం మొత్తం పోలియో రహితంగా మారాలంటే ప్రతి తల్లిదండ్రి తమ బాధ్యతగా భావించి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది ఆరోగ్యశాఖ ఏఎన్ఎం గ్రామపంచాయతీ సిబ్బంది ఆశా వర్కర్లు కార్యకర్తలు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్‌ను సన్మానించిన 'బండి సతీష్'



**దామెర, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** దామెర మండలం ఊరుగొండ గ్రామం నుండి నూతనంగా గ్రూప్ 1 ద్వారా డిప్యూటీ కలెక్టర్ గా నియమితులైన మహమ్మద్ అహ్మద్ ను ముదిరాజ్ నాయకుడు బండి సతీష్ ఘనంగా సన్మానించారు. కుల, మతాలకు అతీతంగా ఒకరినొకరు వరుసలు కలుపుకుని ప్రేమ, ఆప్యాయతలతో పలకరించుకునే ఒక చిన్న గ్రామం నుండి ఉన్నత చదువులు చదివి గ్రూప్ 1 లో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికై.. ప్రస్తుతం మెదక్ లో విధులు నిర్వహిస్తున్న ఊరుగొండ గ్రామ ముద్దు బిడ్డ మహమ్మద్ అహ్మద్ గ్రామ మస్జిద్ కమిటీ, మరియు గ్రామ పెద్దమనుషులు, అన్ని వర్గాల ప్రజల ఆధ్వర్యంలో ర్యాలీతో ఆహ్వానించుకుని సన్మానించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబం నుండి ఎంతో శ్రమతో కష్ట పడి చదివి తన ఆశయాన్ని సాధించు కోవటం గర్వించే విషయమన్నారు. యువత అహ్మద్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత మైన స్థానాలకు ఎదుగాలన్నారు. ఊరుగొండ గ్రామస్తులు పెద్ద మొత్తంలో తరలి వచ్చి డిప్యూటీ కలెక్టర్ ను సన్మానించి గ్రామంలోకి ఆహ్వానించారు.

## చిన్నారి నీ ఆశీర్వదించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డీ




**రాయపర్తి, అక్టోబర్ 12, ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ కానిస్టే బుల్ తుళ్ల సంపత్ కూతురు నీతిలా నేహా నూతన వస్త్ర ఫలా పుష్పలంకరణ కార్య క్రమంలో ఆదివారం పాల్గొని చిన్నారినీ ఆశీర్వ దించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీని వాస్ రెడ్డి. రాయపర్తి మండల మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ ,బిఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ముఖ్య నాయకులు కర్ర రవీందర్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఉబ్బని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండ దండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ - పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి అక్టోబర్ 12 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని 40 గ్రామాలలో బాధితులకు అండగా ఎస్సార్ ఆర్ ఫౌండేషన్ పని చేస్తుందని వారి కష్టసుఖాలతో పాలుపంచు కుంటున్నారని ఎస్సార్ అర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన కొత్తోజు సోమయ్య చారీ,వంగ యాకంత, చేరిపల్లి రాములు ఇటీవల వివిధ కారణాల వల్ల మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఒక్కో కుటుంబనికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.

ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్, ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఉబ్బని సింహాద్రి స్థానిక నాయకులు అయిన తాజా మాజీ సర్పంచ్ నలామాష సారయ్య బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమాళ్ళు, మాజీ ఉప సర్పంచ్ పయ్యాల కొమురుమాళ్ళు, పార్టీ ముఖ్య నాయకులు చిన్నపాక శ్రీను, వంగళ ఐలయ్య, చిన్నపాక వెంకన్న, తండల రాజు, రాపాక మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారమే ముదిరాజుల లక్ష్యం





నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 12 (ప్రజా జ్యోతి) రాజ్యాధికారమే ముదిరాజుల లక్ష్యం. నిజామాబాదు రూరల్ జక్రాన్ పల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ మండల అధ్యక్షుడు యాటకర్ల దేవేశ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ కులస్తుల మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముదిరాజులకు అన్ని రాజకీయ పార్టీలు మొండి చేయి చూపించాయని రానున్న ఎన్నికలలో ముదిరాజుల అందర్నీ పార్టీలకతీతంగా గెలిపించుకుంటామని అన్నారు.ముదిరాజులందరూ రాజ్యాధికారం వైపు అడుగులు వేస్తున్నారని, రాజ్యాధికారమే ముదిరాజుల లక్ష్యం, ముదిరాజులల్లో చైతన్యం వచ్చి మేమెంతో మాకు అంత అన్న నినాదంతో ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. ముదిరాజులకు అన్ని కోణాల్లో అన్యాయానికి గురవుతున్నారన్నారు. ముదిరాజులు అడిగే స్థాయి నుండి, శాసించే స్థాయికి ఎదుగుతారని. జక్రాన్ పల్లి గడ్డపై ముదిరాజుల జెండా ఎగరవేయడానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువసేన రాష్ట్ర కార్యదర్శి కొప్పు రాజేందర్,ఈర్ల భూమేష్, సోప్పరి వినోద్, సిహెచ్ గోపి, పిట్ల కిషన్, పెద్దమ్మల గంగాధర్, శీలం మహేందర్, బొంగు సదానంద్. రొయ్యల నరేష్, బోండ్ల అరుణ్, కొప్పు సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## పరుగుపందెంలో సత్తా చాటిన విద్యార్థులు




భిక్కనూరు,ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) భిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు కరీంనగర్ లో నిర్వహించిన హాఫ్ మారతాన్ 5 కిలోమీటర్స్ పరుగు పందెంలో మనో శ్రీ 5 కిలోమీటర్ల పరుగు పందెం లో మూడవ స్థానంలో లో నిలవగా, జోష్నా, ఠాగూర్ రన్నర్ అప్స్ గా నిలిచి వారి సత్తాను చాటుకున్నారని కోచ్ భరత్ ఆనందం వ్యక్తం చేశాడు.

## బీసీలంతా మేలుకునే సమయం ఆసన్నమైంది

- 42% రిజర్వేషన్లు లేని ఎన్నికలు మాకు వద్దు
- బీసీలు రాజకీయంగా ఎదగ వద్ద





భిక్కనూరు, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) భిక్కనూరు పట్టణంలోని బీసీ మహిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు.ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి మాట్లాడుతూ..... 5 లక్షల మంది తెలంగాణ రాష్ట్రంలో ఒక కోటి 75 లక్షల బీసీ జనాభా ఉండగా, నాయకుల ఎదుగుదలకు బీసీల ఓట్లు కావాలి గాని, రిజర్వేషన్లు మాత్రం ఇవ్వరా, బీసీల ను రాజకీయంగా ఎదగనివ్వరా, రాష్ట్రంలో ముఖ్యమైన పదవులను బీసీలకు ఇవ్వరా ,అగ్రవర్ణ కులాలే ఎదగాలి కానీ మమ్మల్ని ఎదగనివ్వరా, బీసీల అభివృద్ధి కొరకు మరో మరో జంగు సైరన్ వినిపించడానికి రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించాడు.

## దీన్ దయాల్ స్పర్శ్ యోజన రాష్ట్ర స్థాయి జనరల్ నాలెడ్జ్ పోటీ పరీక్షలు







నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 12 (ప్రజా జ్యోతి) విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్గి ఉండాలని, విషయ పరిజ్ఞానం,అంతర్లీనంగా ఉన్నా ప్రతిభా సామర్థ్యాలను పోటీ పరీక్షలు పెంపొందిస్తాయని నిజామాబాద్ సబ్ డివిజన్ తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు సుష్మితాబెనర్జీ పేర్కొన్నారు. కేంద్ర తపాలా శాఖ తరపున 'దీన్ దయాల్ స్పార్శ్ యోజన' రాష్ట్ర స్థాయి జనరల్ నాలెడ్జ్ పోటీ పరీక్షను ఆదివారం నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి సుష్మితాబెనర్జీ మాట్లాడుతూ.. పాఠశాల విద్య అనేది భవిష్యత్ లక్ష్యాలకు మూలమని, పోటీ పరీక్షలపై ఆసక్తి పెంచుకొంటే ఉన్నత చదువులలో రాణించవచ్చని అన్నారు. పోస్టల్ పిలాటలి అకౌంట్ వున్న ఆరు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం పోటీ పరీక్షను నిర్వహించబడుతుందన్నారు. విద్యార్థులలో తపాలా శాఖ పైన అవగాహనా, స్టాంపుల సేకరణ అలవాటును పెంపొందించి విజేతలైన విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించి ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థులు తపాలా సంస్థ యొక్క ప్రయోజనాలను తెలుసుకొని సద్వినియోగం పరుచుకోవాలన్నారు. తదనంతరం విద్యార్థులకు పోస్టల్ శాఖ తరపున పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యశోధక్ పాఠశాల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య, డిచ్ పల్లి,ఆర్మూర్,ధర్పల్లి, సబ్ పోస్ట్ మాస్టర్స్ రాజు కుమార్, వెంకటదాస్, మహేందర్, తపాలా శాఖ మెయిల్ ఓవర్సీస్ ప్రతినిధులు గోపాల్, స్నేహిత్, ప్రవీణ్, లింగం, పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, రాజు, శంకర్,రవి, శ్రీధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హస కొత్తూరు గ్రామంలో పోలీస్ కళ బృందం







కమ్మర్ పల్లి అక్టోబర్ 12, ( ప్రజా జ్యోతి). నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యఆదేశల మేరకు నిజామాబాద్ పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ హసకొత్తూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ప్రజలకు నాటికలు,పాటల రూపంలో వివిధ సామాజిక అంశాలపై విలువైన సందేశాలు అందించబడ్డాయి. కల్తీ కల్లు వద్దు జీవితం ముద్దు, రోడ్డు భద్రతపై అవగాహన, హెల్మెట్ ధరించండి, హెల్మెట్ బరువు కాదు ఇది బాధ్యత, జీవించు, రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకుని వెళ్ళరాదు మహిళల రక్షణ కోసం: మహిళలు ఏవైనా అసౌకర్యానికి గురైనపుడు నంబర్ 8712659795 లేదా డయల్,100 కు కాల్ చేయగలరు. మొబైల్ పోగొట్టినపుడు దొంగిలింపు సందర్భంలో పోర్టల్ ద్వారా రికవరీ చేయించుకోవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో: ఎమర్జెన్సీ సేవల కోసం డయల్,100 ఉపయోగించండి. ఆన్లైన్ మోసాలపై హెచ్చరిక: సైబర్ మోసాల నుండి రక్షణ కోసం అప్రమత్తంగా ఉండండి,ఏదైనా మోసానికి గురైతే టోల్ ఫ్రీనంబర్ 1930 కు ఫోన్ చేయండి మాదక ద్రవ్యాల దుష్పరిణామాలు,మత్తు పదార్థాలు జీవనాన్ని నాశనం చేస్తాయి. మాదకద్రవ్యాల వినియోగం నేరం చట్టపరమైన శిక్షకు లోనవుతారు. యువత మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలి. సామాజిక సమతా సందేశం: అందరూ అన్నదమ్ముల్లా శాంతియుతంగా కలిసిమెలిసి జీవించాలి సమాజంలో జరుగుతున్న నేరాలు, చట్టాలపై అవగాహన కల్పించబడింది ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై అనిల్ రెడ్డి కళాబృందం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెంటల్ వెల్నెస్ కార్యక్రమం




బాన్సువాడ ఆర్ సి 12 అక్టోబర్ ( ప్రజా జ్యోతి) బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెంటల్ వెల్ నెస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మధుమలాంచ డిగ్రీ కళాశాల రిటైర్డు ప్రిన్సిపల్ యార్లగడ్డ శ్రీనివాస్ పాల్గొని బీర్కూర్ మహాత్మా జ్యోతిబా పులే స్కూల్ లో పిల్లలను దృష్టిలో ఉంచుకొని వారికి..స్కూల్ పిల్లల భవిష్యత్తు కార్యాచరణ,క్రమశిక్షణ, నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి తండ్రి మనకోసం ఎంత వరకు చేశారు,మనం తల్లి తండ్రి కోసం ఏం చేస్తున్నాం,భవిష్యత్తు లో మనం ఏలా ఉండాలి, అనే దాని పై చదువులు,ఉద్యోగాలు గురించి వివరణ అన్వేషణ మరియు ప్రయోగాలు, సమస్యలు పరిష్కారం, జ్ఞానం సామర్థ్యాలు,సృజనాత్మక కృత్యాలు, నైపుణ్యాలు ఆటలు మరియు క్రీడల గురించి మెంటల్ వెల్ నెస్ కార్యక్రమం నిర్వహించారు,అనంతరం యార్లగడ్డ శ్రీనివాస్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలె రమేష్ ,సేకరెట్రి జెట్టి రవీందర్ , ట్రెజరర్ మేకల గాలయ్య ,జోన్ ఛైర్మెన్ కోట్టురి సంతోష్ , సీనియర్ లయన్స్ సభ్యులు %హీూ% రషిద్ ,కిషోర్ దాస్,మేకల విఠల్ , లయన్స్ సభ్యులు కొంగ్రి అశోక్ యాదవ్ ,పెంద్యాల రమేష్ ,సాయికృష్ణ ,సుధాకర్ రెడ్డి , బస్వంత్ పటేల్ ,కార్తీక్ పటేల్ పాల్గొన్నారు.



## మహేశ్వరి ఆయిల్ మేనేజర్ సురేష్ కుమార్ పై స్థానికుల ఫైర్



భిక్కనూరు అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) భిక్కనూరు మండలంలోని జంగంపల్లి శివారులో గల 886 సర్వే నెంబర్లు గల మహేశ్వరి ఆయిల్ పరిశ్రమ లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, వారికి ఉద్యోగ భద్రత కార్డ్స్ ఇవ్వాలని, లేబర్ రైట్స్ ప్రకారం ఇన్సూరెన్స్ కల్పించాలని, ఈ పరిశ్రమ ద్వారా గ్రామంలోని యువతీ, యువకులకు ఉపాధి దక్కుతుందని ఆశపడ్డ వారందరికీ నేడు నిరాశ ఎదురయింది.కేవలం మేనేజర్ సురేష్ కుమార్ యొక్క వింత ధోరణి వల్ల స్థనికులకు ఉద్యోగం లేకపోగా,గతంలో 40 మంది పనిచేసిన మహిళ కార్మికులు నేడు ఒక్కరు కూడా లేరు.దానికి కారణం వినిపిస్తున్న పేరు మేనేజర్ సురేష్ భాష తీరు అని స్థానికులు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు శివ శంకర్ మాట్లాడుతూ... ఇటీవల మేనేజర్ విలేకరులతో మాట్లాడిన తీరును గుర్తు చేస్తూ, ప్రజాస్వామ్యంలో పాత్రికేయులకు లేని విలువ సామాన్య కార్మికులకు ఉంటుందా అని ఆయన నిలదీశారు.పరిశ్రమలో కార్మికుల నియామకం కేవలం మేనేజర్ చేతిలో ఉండడం వల్ల దాన్ని ఆయన సరిగా ఉపయోగించుకోవడంలేదని, మేనేజర్ పదవికి ఆయన అర్హుడు కాదని అన్నాడు.స్థానికుల కంటే కూడా బిహారి వాళ్ళకి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తూ స్థానికులు బీహార్ కు వలస వెళ్లే పరిస్థితులు తీసుకొచ్చారని, దీనివల్ల 75% స్థానిక స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లేకుంటే ఈ విషయమై ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించాడు.

# పిన్నీసు కథ



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 12 (ప్రజా జ్యోతి) ప్రతిభ కనబరిచిన ఆటగాడు మెడలో వేలాడు మెడల్స్ ఎంత పవర్ ఫూలో 30 ఏళ్ల క్రితం మొలతాడుకు, స్త్రీల పసుపు తాడుకు వేలాడే (కాంట) సూది పిన్నిసులు అంతే ..!! ఆ రోజుల్లో అవ్వయ్య చెప్పు తెగిపోతే కాపాడేది పిన్నిసే. మూడు నాలుగు సంవత్సరాలకోసారి కుట్టించే నెక్కరు వెనకాల కుట్లు ఊడిపోతే కాపాడింది ఆ పిన్నిసే. ఆ రోజుల్లో ఎప్పుడు పడితే అప్పుడు బట్టలు కొనేవారు కాదు.. సంవత్సరానికోసారి అదైనా ఫండక్కే కొనేవారు. అరికాలుకు ముల్లు గుచ్చుకుంటే పిన్నిసుతోనే ఆపరేషన్ చేసి తీసేవారు. చెవిలో గుమిలి (గుబిలి జివిలి) తీసుకోవాలంటే పిన్నిస్ తో తీసేవారు. ఏదైనా పీచున్న కూర (మాంసాహారాలు. మటన్, చికెన్, చేపలు ఇంకేదైనా) ఇంకేదైనా నారా వంటివి పంట్లో ఇరుక్కున్నా పిన్నిసే వాడేవారు. చిన్నప్పుడు పెన్ను పత్తి సరిగ్గా రాయకపోతే పాలిని తీసేసి దానికున్న గాడిలోంచి గడ్డ కట్టిన ఇంచును పిన్నిస్ తోటే శుభ్రం చేసేవాళ్లం. బాల్ పెల్లిలో ఉండే వాల్ సరిగ్గా తిరగకపోయినా ఆ పిన్నిస్ తోటే రిపేర్. జెండా వందనం రోజున పిల్లల జేబులోకి జెండా బొమ్మని పిన్నిస్తోనే పెట్టుకుంటారు. ఈ పిన్నిస్ ను న్యూయార్క్ చెందిన వాల్టర్ ఆంట్ 1849లో కనుగొన్నారు ఇప్పటికీ మార్పు చెందరి పురాతన అమూల్యం ఈ పిన్నిస్.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలి





ఎల్లారెడ్డి, అక్టోబర్ - 12(ప్రజా జ్యోతి) ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలి ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు మేరకు స్థానిక ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించడం, రహదారి భద్రత ప్రజల రక్షణకు ఆటోడ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. డ్రైవర్లు ఎల్లప్పుడూ తమ వద్ద డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఆర్ సీ ఇన్స్యూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటి చెల్లుబాటు అయ్యే పత్రాలు ఉంచుకోవాలని సూచించారు. ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకోకుండా, సౌండ్ బాక్సులు పెట్టకుండా ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని సూచనలు చేశారు.డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదు, మద్యం లేదా మత్తు పదార్థాలు వాడి వాహనం నడపరాదు, అలాగే పోలీస్ తనిఖీల సమయంలో సహకరించడం తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు. అంతేకాక, సందేహాస్పద వ్యక్తులు లేదా నేర సంబంధిత సమాచారం ఉంటే వెంటనే 100 నంబర్ కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్లారెడ్డి పోలీసు శాఖ తరఫున ఆటోడ్రైవర్లను ు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించి, సురక్షితమైన, శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో భాగస్వామ్యులు కావాలని కోరాడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ 2 సుబ్రమణ్య చారి, హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్ రెడ్డి కానిస్టేబుల్స్ రాజేశ్వర్ హోమ్ గార్డ్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియోపై తప్పుడు ప్రచారం: వైద్యాధికారి యమీమా



భిక్కనూరు అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) బిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి యామిమా మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాలలో చిన్నారులకు సంబంధించిన పోలియో చుక్కలు గురించి వస్తున్న వార్తలు నమ్మవద్దని,పోలియో చుక్కలు వేసే సమయంలో వైద్యశాఖ అధికారిక ప్రకటన ద్వారా తెలియజేస్తుందని, ఎవరు కూడా ఇలాంటి వదంతులను నమ్మవద్దని ఆమె తెలిపారు.

## గ్రామపంచాయతీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**నంగునూరు అక్టోబర్ 12 ప్రజా జ్యోతి** ఈనెల 24, 25వ తేదీలలో సిద్దిపేట పట్టణంలో జరుగు గ్రామపంచాయతీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆదివారం నంగునూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల సమావేశం యూనియన్ అధ్యక్షులు దేవులపల్లి రాజమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవికుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర మహాసభలో చర్చించబోతున్నారని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మూలంగా వారికి మల్టీపర్పస్ విధానం రద్దు చేయకపోవడం, పెరిగిన ధరల అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం, గ్రామపంచాయతీ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమస్యలపై చర్చ జరిపి రానున్న కాలంలో కనీస వేతనం 26వేల సాధనకై, మల్టీ పర్పస్ విధానం రద్దుకై, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని దానికోసం రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కోశాధికారి చిట్యాల కనకయ్య, యూనియన్ నాయకులు బాలయ్య, కనకయ్య, శేఖర్, పరశురాములు, కిషన్, బాలరాజ్, దేవులపల్లి దేవవ్వ, కళావతి, కనకలక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి అండగా నిలుస్తాం

### – పండు పౌండేషన్ సభ్యులు చిక్కుడు స్వామి



**తొగుట అక్టోబర్ 12, (ప్రజాజ్యోతి):** మృతుని కుటుంబానికి అండగా నిలుస్తామని పండు పౌండేషన్ సభ్యులు చిక్కుడు స్వామి హామీ ఇచ్చారు. తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన బర్రెంకల, కిష్టయ్య కుటుంబానికి అండగా నిలిచిన పండు ఫౌండేషన్ సభ్యుడు చిక్కుడు స్వామి మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం ను అందజేశారు. అనంతరం స్వామి మాట్లాడుతూ కిష్టయ్య తన వ్యవసాయ పనుల నిమిత్తం పనిచేసుకుంటూ ఊహించని ప్రమాదానికి గురై అకాల మరణం పొందడం బాధాకరమని, ఆయన మృతి బాధిత కుటుంబానికి తీరని లోటు అన్నారు. కిష్టయ్య కుటుంబానికి ఎల్లవేళలా సహా సహకారాలు అందిస్తామని పండు ఫౌండేషన్ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పండు ఫౌండేషన్ సభ్యులు, తుక్కాపూర్ గ్రామ ప్రజలు, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మల్లన్న ఆలయం







**కొమురవెల్లి, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):** శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో ఆదివారం సందర్భంగా భక్తుల రద్దీ ఉత్సాహభరితంగా కనిపించింది. రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 20 వేల మంది భక్తులు కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్నారూ శనివారం రాత్రి నుండే భక్తులు కొమురవెల్లి కి చేరూకొని ఆలయ ప్రాంగణంలో బసచేసి, ఆదివారం ఉదయన్నే కోనేటిలో స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలలో వెల్లి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ వర్గాలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. స్వామివారి నామస్మరణతో "మల్లన్న స్వామి మమ్మేలు" అంటూ భక్తులు ఆలయ ప్రాంగణాన్ని మారుమ్రోగించారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన

## మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్



**రాయపోల్, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):** రాయపోల్ మండల కేంద్రానికి చెందిన ప్రజాహిత ఫౌండేషన్ సభ్యుడు తుప్పతి ప్రవీణ్ వివాహం స్థానిక జీఎల్ఆర్ గార్డెన్‌లో ఆదివారం జరిగింది. వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి మోహన్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటీసీ లింగాయపల్లియాదగిరి తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులను ఆశీర్వదించిన ఉమ్మడి దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకింది మంజూర్, మైనార్టీ నాయకులు యూసుఫ్, మండల నాయకులు స్వామి, నర్సింగరావు, బాసం నరసింహారెడ్డి, దేశమంత రెడ్డి తదితరులు ఉన్నారు.

## నిర్దేశిత వైద్య సేవలు ప్రజలకు సకాలంలో అందించాలి

### – రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**కొల్చారం (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 12:** నిర్దేశిత వైద్య సేవలు సకాలంలో ప్రజలకు అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆదివారం ఉదయం ఆకస్మికంగాహా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజర పట్టిక , మందుల స్టాక్ రిజిస్టర్ ఆసుపత్రి పరిసరాలు పరిశీలించి వైద్యాధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా. సీజనల్ వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా అవసరమైన చర్యలు చేపట్టారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్లవేళలా వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు విశేష కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ మహా సభలను జయప్రదం చేయాలి

### – సీఐటీయూ జిల్లా కోశాధికారి జి భాస్కర్ – సీఐటీయూ 4 వ మహాసభల కరపత్రం విడుదల చేసిన జిల్లా కోశాధికారి



**తొగుట అక్టోబర్ 12, (ప్రజాజ్యోతి):** సిఐటియు 4 వ మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ పిలుపునిచ్చారు. సిద్ధిపేట జిల్లా తొగుట మండల కేంద్రంలో ఆదివారం గ్రామ పంచాయతీ కార్మికుల మండల స్థాయి సమావేశం నిర్వహించిన అనంతరం నవంబర్ 9 నుండి 10 వ తేదీ వరకు నిర్వహించే సిఐటియు సిద్దిపేట జిల్లా 4వ మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ సిఐటియు అనునిత్యం కార్మికుల హక్కులకోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ దేశంలోని అగ్రగామి కార్మిక సంఘంగా నిలుస్తుందని తెలిపారు. సిఐటియు ఐక్యత, పోరాటం అనే నినాదంతో ఆవిర్భవించిందని, అవిర్భావం నుండి పాలకులు తెచ్చే కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుతుందని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసిందని, అధికారంలోకి వచ్చాక కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తూ బీజేపీ మోడి ప్రభుత్వం పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేస్తుందని విమర్శించారు. విదేశీ టూర్లు తప్ప కార్మికుల, ఉద్యోగుల, ప్రజల బాధలు పట్టడం లేదనీ, కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చి 4 లేబర్ కోడ్లు తెచ్చిందని, ఆర్థిక సంస్కరణలను వేగంగా అమలు చేస్తుందన్నారు. కార్మిక చట్టాల రక్షణ కోసం సిఐటియు అందరిని ఐక్యం చేసి దేశవ్యాప్త సమ్మెలు నిర్వహిస్తుందని, కేంద్ర ప్రభుత్వం నిత్యావసర ధరలు విపరీతంగా పెంచి దేశ ప్రజలను మోసం చేస్తుందన్నారు. స్కీమ్ వర్కర్ లకు బడ్జెట్లో నిధులు తగ్గించడం దుర్మార్గమన్నారు. కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేలు అమలు చేయాలని పోరాడుతుంటే రోజుకు 178 రూపాయలు ఉండాలని నిర్ణయించిందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయకపోగా, పని గంటలు పెంచుతూ జిఓ 282 ను, కనీస వేతనాల జీఓలను సవరించ లేదనీ, స్కీం వర్కర్ల, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, మెప్మా పట్టణ ఆర్పి, ఐకేపీ, విఓఏ, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు, పని భారం విపరీతంగా పెరిగిగాయని, అసంఘటిత రంగం హమాలి, భవన నిర్మాణ, ట్రాన్స్ పోర్ట్, తదితర కార్మికులకు సాంఘీక భద్రత లేదన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అనులుకై పోరాటాలను ఉధృతం చేయాలసిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈనేపధ్యంలోనే సిఐటియు జిల్లా 4వ మహాసభలు జిల్లా కేంద్రమైన సిద్దిపేట పట్టణంలో నవంబర్ 9,10 తేదీలలో నిర్వహిస్తున్నామనీ, ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ మహాసభల జయప్రదానికి మిత్రులు, శ్రేయోభిలాషులు, వాపార సంస్థలు, మేధావులు, అధికారులు, కార్మికులందరూ విరివిగా ఆర్థిక, హార్థిక సహాయ సహాకారాలు అందించి సహాకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ తొగుట మండల కన్వీనర్ ఏ.వసంత, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ తొగుట మండల అధ్యక్షులు నర్సింలు, కార్యదర్శి మాణిక్యం కార్మికులు రాములు, యాదగిరి, పోచయ్య, నరసయ్య, మల్లయ్య, శ్యామల, ఏసు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

### – సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి



**మిరుదొడ్డి,అక్టోబర్ 12, ( ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన కనీస వేతన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్ లోనే కార్మిక ఖాతాలో పెండింగ్ వేతనాలు వెంటనే జమ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కనీస వేతనాలు అమలు చేస్తాం, అర్హత కలిగిన వాళ్ళను పర్మినెంట్ చేస్తామని చెప్పిన ప్రభుత్వం హామీలు అమలు చేయకపోగా నెలలు తరబడి వేతనాలు పెండింగ్ లో ఉంటున్నాయని విమర్శించారు. అర్హత కలిగిన వాళ్లను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే తర్వాత ఎప్పుడైనా నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. గత నెలలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు విడుదల చేశామని చెప్పినా అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ వేతనాలు చెల్లించ లేదని అన్నారు. నవంబర్ 09, 10 వ తేదీలలో సిద్ధిపేట లో జరిగే 4 వ సీఐటియు జిల్లా మహాసభలను కార్మికవర్గం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటియు మండల కన్వీనర్ మద్దెల అంజయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు సురేందర్, కార్మికులు రాములు, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తు బొత్తులాట స్థావరంపై పోలీసులు మెరుపుదాడి

### – ముగ్గురు జూదరులు అరెస్ట్ – 5 మోటార్ సైకిళ్లు, 8 మొబైల్ ఫోన్లు, రూ.3,29,500 నగదు స్వాధీనం – తూప్రాన్ సిఐ రంగాకృష్ణ





**వెల్దుర్తి ప్రజాజ్యోతి అక్టోబర్ 12** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని దామరంచ అటవీ ప్రాంతం శివారులో గుట్టుచప్పుడు కాకుండా కొందరు వ్యక్తులు అటవీ ప్రాంతల్లో నాణేలు ఎగరవేత జూదక్రీడలపై పోలీసులకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు మూకుమ్మడిగా దాడులు నిర్వహించామని తుప్రాన్ సిఐ రంగాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమాచారాన్ని ఆధారంగా చేసుకొని, వెల్దుర్తి ఎస్ఐ రాజు తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక దాడి నిర్వహించారని అయన అన్నారు. దాడి సమయంలో, అక్కడ జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకునమని, సుమారు పది మందికి పైగా వ్యక్తులు అక్కడి నుండి పారిపోయారన్నారు. దాడి సమయంలో సంఘటన స్థలాన్ని పరిశీలించగా, జూదంలో ఉపయోగించిన 5 మోటార్ సైకిళ్లు, 8 మొబైల్ ఫోన్లు మరియు రూ.3,29,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ నగదు వారు ఆటలో ఉపయోగించినదిగా గుర్తించారు. అక్కడి నుండి సేకరించిన ఆధారాలను ఆధారంగా చేసుకొని, జూదం నిర్వహించిన ప్రధాన వ్యక్తులు మరియు పరారీలో ఉన్నవారి వివరాలను సేకరించడానికి దర్యాప్తు కొనసాగిస్తున్నామన్నారు. జూదం ఆడటం వలన గ్రామీణ ప్రాంతాల్లో చట్టం మరియు శాంతి భద్రతలకు భంగం కలుగుతుందని, ఇటువంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తూప్రాన్ సీఐ రంగా కృష్ణ తెలిపారు.. ప్రజల సహకారంతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తుందని పేర్కొన్నారు. జూదాలు వల్ల చాలా కుటుంబాలు నష్టపోతున్నాయని, జూదం సమాచారం ఉంటే నేరుగా సమాచారం అందించాలని సిఐ పిలుపునిచ్చారు. ఇటువంటి రహస్య సమాచారం ఇచ్చే వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజలు జూదాలకు దూరంగా ఉండాలని సూచించారు. లేదంటే వాటివల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని కేసులపాలై పోలీసు స్టేషన్ ,కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని తెలియజేసారు. ఈ సంఘటనపై సంబంధిత విభాగ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రంగాకృష్ణ తో పాటు ఎస్ఐ రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అందరికీ వేదం అభినందనీయం

### – బీజేపీ జాతీయ నేత మురళీధర్ రావు – దత్తగిరిలో ప్రత్యేక పూజలు





**జహీరాబాద్, అక్టోబర్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )** రాష్ట్రంలో ఎక్కడ ఈ విధంగా అందరికీ వేద విద్యను అందించడం అభినంద నీయమని బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్ రావు అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమాన్ని సందర్శించారు. ముందుగా ఆలయ అర్చకులు రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతిర్లింగా లు ప్రత్యేక రుద్రాభిషేకం, మహా మంగళహారతి నిర్వహించారు. శ్రీ దత్తాత్రేయ స్వామివారు, పంచ వృక్షాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వ హించి మొక్కులు చెల్లించుకున్నారు. దత్తగిరి ఆశ్రమాన్ని సందర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు మురళీధర్ రావు పేర్కొన్నారు. విశ్వ మానవ ధర్మ ప్రచారం, ఉచిత వేద పాఠశాల, గోసేవ, నిత్య అన్నదానం, నిర్వ హించడంపై ట్రస్ట్ సభ్యులను అభినందించారు .వారిని ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ ఆయనకు తీర్థ ప్రసాదం అందజేసి ఘనంగా సన్మానించారు. వారి వెంట బీజేపీ రాష్ట్ర నాయకులు శేరి నర్సింగ్ రావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు పండరినాథ్, మండల అధ్యక్షుడు బంటు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అవకాశం కల్పిస్తే ఎంపీటీసీగా పోటీ చేస్తా

గాలి లక్ష్మీనారాయణ



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి ఎంపీటీసీగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, పార్టీ నాయకులు అవకాశం కల్పించి ఎంపీటీసీ టికెట్ ఇస్తే భారీ మెజారిటీతో గెలుస్తానని తుజాల్పూర్ గ్రామానికి చెందిన గాలి లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని కొనియాడారు. ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, గృహజ్యోతివంటి తదితర కార్యక్రమాలే తనను గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి ఎంపీటీసీ టికెట్ తనకి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నట్లు తెలియజేశారు.

## కౌన్సిల్లో తీర్మానం చేసిన పనులను త్వరితగతిను ప్రారంభించాలి

చిగురింత నర్సింహారెడ్డి





**బాలాపూర్, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొ రేషన్ కౌన్సిల్లో గతంలో తీర్మానం చేసిన పనులను త్వరితగతిన ప్రారంభిం చాలని మాజీ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ లోని మారుతి నగర్ కాలనీ ఆయన ఆదివారం పర్యటించారు.ఈ సందర్భంగా కాలని వాసులను పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కౌన్సిల్ లో తీర్మానం చేసిన పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తిచేయాలని అధికారులను కోరారు. డ్రైనేజీ నిర్మాణం పనులు పూర్తి చేసిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, కాలని సభ్యులు లింగం, వెంకటేశ్ గౌడ్, వెంకటేశ్, రమాదేవి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు

– కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి



**ఎల్బీనగర్, అక్టోబర్ 11 ప్రజాజ్యోతి ప్రతినిధి :** వనస్థలిపురం డివిజన్లో ఆర్టీసీ కాలనీలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో కమిషనర్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మిషన్ డైరెక్టర్ ఎన్ హెచ్ ఎం తెలంగాణ చేపట్టిన ఆర్టీసీ కాలనీలలో చిన్నారులకు పల్స్ పోలియో వేసిన కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జాంగిర్ కాలనీ యూసుఫ్ బాయ్ . మల్లికార్జున నగర్ కాలనీ నిరంజన్ క్రిస్టియన్ కాలనీ ప్రెసిడెంట్ హరేందర్ రెడ్డి కృష్ణయ్య రవీందర్ ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం నిర్మించుకుందాం

– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్,అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** సమాజంలో పోలియోను నిర్మూలించడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, పోలియో రహిత సమాజాన్ని నిర్మించుకోవాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఆర్టీసీ బస్ స్టాండ్లో చిన్నారులకు పోలియో చుక్కలను వేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,డిఎం అండ్ హెచ్ ఓ విజయ లక్ష్మి,నేతలు అగ్గనూర్ బస్వ%ళి%,చెంది తిరుపతి రెడ్డి,కృష్ణారెడ్డి,కరుణాకర్,కొప్పునూరి ప్రవీణ్, నక్క బలరాజ్,యాదిగిరి యాదవ్,మాధవలు యాదవ్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్,జయ ప్రకాష్,రవితేజ,బాల గంగ దర్ తిలిక్,సీతారాం ప్రభు,అనిల్,రాజు నాయక్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి

– కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ఎల్బీనగర్, అక్టోబర్ 11 ప్రజాజ్యోతి ప్రతినిధి :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ ప్రభుత్వ పాఠశాల ఎస్కేడి నగర్ డిపిఎస్ స్కూల్ టీచర్స్ కాలనీ వినాయక మండపంలో ఏర్పాటు చేసిన పోలియో కార్యక్రమంలో జబి యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రెండు చుక్కలు, జీవితానికి ఒక మెట్టు.0-5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలి అని.పిల్లలను పోలియో మహమ్మారి నుండి కాపాడుకోవడా నికి, భవిష్యత్తులో వారు ఆరోగ్యంగా ఉండడానికి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ బిడ్డలకు పోలియో చుక్కలు వేయించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మౌనిక, లేక శ్రీ, అక్సా పాల్ మరియు టీచర్స్ కాలనీ ఫేస్ టు అధ్యక్షులు శివ,పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

## పోలియో రహిత తెలంగాణ లక్ష్యంగా పోలియో ముందు

– డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



**సికింద్రాబాద్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) :** తార్నాక డివిజన్లోని బస్తీ దవాఖాన ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ "తల్లిదండ్రులందరూ బాధ్యతగా వ్యవహరించి ఐదు ఏళ్ల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలి. పోలియో వ్యాధి నుండి రక్షణ పొందడానికి పోలియో టీ కా మాత్రమే శాశ్వత పరిష్కారం అని తెలిపారు. కాబట్టి చిన్న పిల్లల ఆరోగ్యం పై నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా పోలియో డ్రాప్స్ వేయించాలి," అని సూచించారు.ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజస్వి, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలను తరలించవద్దు





– కోడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ ఎన్నిక
– కన్వీనర్‌గా కోట్రికె లక్ష్మీనారాయణ గుప్త
– కో కన్వీనర్‌గా గంటి సురేష్, ఎరన్ పల్లి శ్రీనివాస్, శాంత్ కుమార్, గౌసన్, నవాజ్, రమేష్ బాబు ఎన్నిక

**కొడంగల్, అక్టోబర్ 12 ప్రజాజ్యోతి :** కోడంగల్‌లో ఏర్పాటు చేయనున్న మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల పాఠశాలను లగచర్లకు తరలించవద్దని కోడంగల్ ప్రాంతానికి తీవ్రంగా నష్టం వటిల్లుతుందని కోడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ లక్ష్మీనారాయణ గుప్తా, కో కన్వీనర్ లు గంటి సురేష్, ఎరన్ పల్లి శ్రీనివాస్, శాంత్ కుమార్, గౌసన్, నవాజ్, రమేష్ బాబులు అన్నారు, ఆదివారం కోడంగల్ లోని రెడ్డి బసిరెడ్డి ఫంక్షన్ హాల్ లో మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలించవద్దని వివిధ రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, వ్యాపారస్తులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఎరన్ పల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పాయిపల్లి లో నిర్మించ తలపెట్టిన మెడికల్ కళాశాలను, పాత కోడంగల్ లో నిర్మించ తలపెట్టిన సమీకృత గురుకులాలను లగచర్లకు ఎందుకు తరలిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు, మెడికల్ కళాశాల నిర్మాణానికి భూ సేకరణ చేసి పరిహారం అందించి సంవత్సరం నుండి మెడికల్ కళాశాల నిర్మిస్తామని ఈ ప్రాంత ప్రజలను ఆశలో పెట్టి ఇతర ప్రాంతాలకు ఎందుకు తరలిస్తున్నారో అధికారులు, ప్రభుత్వం ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉందన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడంగల్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందని వేయి కనులతో ఎదురు చూస్తుంటే ఇచ్చిన వాటిని లగ చర్ల కు తరలించడం అన్యాయమన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతం నుండి విద్యాసంస్థలను తరలించకుండా చూడాలన్నారు, అధికార వికేంద్రీకరణ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు, మెడికల్ కళాశాల రావడంతో ఈ ప్రాంతంలో వైద్యానికి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే అన్ని వసతులు ఉంటాయని సంతోషపడ్డామన్నారు, మెడికల్ కళాశాల ఏర్పాటు ప్రాంత అభివృద్ధి సాధ్యమయ్యేదన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు,

**కోడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యాచరణ నూతన కమిటీ ఎన్నిక :** కన్వీనర్ గా లక్ష్మీనారాయణ గుప్తా, కో– కన్వీనర్లుగా గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్, శాంత్ కుమార్, రమేష్ బాబు, ఎస్ ఎం గౌసన్, నవాజ్, వెంకట్ రామ్ రెడ్డి, అనిల్ కుమార్, అరుణ్ కుమార్, నిఖిల్, ఆమీద్, పవన్ లహుటి, అరిఫ్ తదితరులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, నూతన కమిటీ కన్వీనర్గా ఎన్నికైన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నాపై బాధ్యత ఉంచి కన్వీనర్గా ఎన్నుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు, మెడికల్, సమీకృత గురుకులాలు స్థానికంగా ఏర్పాటు చేసేందుకు కమిటీ సహకారంతో కార్యచరణకు పొందిస్తామన్నారు .

# పరిగికి 400 కేవిఏ సబ్ స్టేషన్ మంజూరు

– ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి
– భవిష్యత్తులో విద్యుత్ ఉత్పత్తికి కేంద్రంగా పరిగి ప్రాంతం
– పరిగి మండలలోపై 6 సబ్ స్టేషన్‌లకు త్వరలో శంకుస్థాపన



**పరిగి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలం రంగాపూర్ వద్ద 400 కేవిఏ సబ్ స్టేషన్ మంజూరు అయ్యి స్థల సేకరణ గురించి ఆర్డర్ రావడం జరిగింది అని ఎమ్మెల్యే డా టి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. పరిగి పట్టణంలో ని వారి నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరు అయినటువంటి 400 కేవిఏ సబ్ స్టేషన్ ను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ఇప్పటి వరకు పనులు కాలేకపోయాయి అని తెలిపారు. తాను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నల్లు కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు తన అభ్యర్థన మేరకు పరిగి కి 400 కేవిఏ మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సుమారు 400 కోట్ల తో 400 సుమారుగా సబ్ స్టేషన్ నిర్మిస్తారని తెలిపారు. త్వరలో ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క పరిగి కి విచ్చేసి 220 కేవిఏ సబ్టేషన్ వద్ద మరో 8 సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు.

అధికారులు స్థల సేకరణ గురించి పని చేస్తున్నారు అని తెలిపారు. పరిగి నియోజకవర్గంలో ఇప్పటికే 220 కేవిఏ సబ్టేషన్ తో పాటు సోలార్, విండ్ లాంటి విద్యుత్ ఉత్పాదకత కేంద్రాలుగా ఉండి పరిగి ప్రాంతం విద్యుత్ ఉత్పత్తికి కేంద్రంగా భవిష్యత్తులో నిలుస్తుందని తెలిపారు. కిస్టాపూర్, తిరుమల పూర్, గండీడ్, చౌదర్ పల్లి, లో 132 కేవిఏ స్టేషన్ల శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. గట్టుపల్లి, పూడూరు మండలం, నస్కల్ పరిగి మండలం, గూడూరు దోమ మండలం, కొత్తపల్లి తాండ చౌడపూర్ మండలం, జాఫర్ పల్లి మండలం పరిగి, గోవిందాపూర్ పరిగి మండలలో పై 6 సబ్ స్టేషన్ లు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృధి చేస్తుందని గుర్తు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని ఎలాంటి పోరాటమైన చేసి 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ జనరల్ సెక్రెటరీ హనుమంతు ముదిరాజ్ బ్లాక్ బి అధ్యక్షులు భరత్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీనియర్ నాయకులు చిన్న నరసింహులు అక్బర్ సర్వర్ టౌర్యా నాయక్ ఆనంద్ మాధవ రెడ్డి ఖదీర్ వెంకటేష్ రమేష్ సాయిరాం అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ప్రజా సంఘాలు



**కులకచర్ల అక్టోబర్ 12( ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన గజ్జి వెంకటయ్య వారం రోజుల క్రితం హార్ట్ ఎటాక్‌తో చనిపోవడం జరిగింది. ఆయన కుటుంబం సభ్యులు భార్య ముగ్గురు పిల్లలు వాళ్ళ అమ్మ అందరు కూడా పేదరికంతో ఇంటి యజమాని లేని అనాధలుగా బాధలో ఉన్నారు. సోషల్ మీడియా ద్వారా సమాచారం అందుకున్న ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మరియు నాయకులు అందరు కలిసి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని జిల్లా వాట్సాప్ గ్రూప్లో చర్చించడం వల్ల ఎవరికి తోచినంత ఆర్థిక సహాయం జమ చేసి ఈరోజు సాయంత్రం స్థానిక కులకచర్ల మండల నాయకులు ఘనపూర్ గ్రామస్తుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు 11వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాగని వెంకట్ రాములు, కస్లాపూర్ మాజీ ఎంపిటిసి ఎం.ఆశన్న, వికారాబాద్ జిల్లా పిఎస్ హెచ్ఎం అధ్యక్షులు తుప్పలి ఆనంద్, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, వికారాబాద్ జిల్లా స్వేరోస్ ఉపాధ్యక్షులు సాల్వీడ్ వెంకటేష్, గండీడ్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నయ్య, గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య, గండీడ్ మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి రంగారెడ్డిపల్లి జె.వివేకానంద్, కుల్కచర్ల మండలం ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఇప్పయిపల్లి మొగులయ్య, గండీడ్ అశోక్, గజ్జి కృష్ణ, చందు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్ పేట్ డివిజన్‌లో బీజేపీ బలమైన శక్తిగా అవతరిస్తుంది





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో డివిజన్ బీజేపీ కార్యవర్గ సమావేశం జరిగింది,గంగారం గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు దేవాల్ యాదవ్ నివాసం వద్ద జరిగింది,ఈ సమావేశంలో డివిజన్ లో నిర్వహించవలసిన సంస్థాగత విషయాలపై చర్చించి,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ లోని యువ మోర్చా,ఓబీసీ మోర్చా మహిళా మోర్చా కమిటీలు ప్రకటించడం జరిగింది,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలుగా నిర్మలా రాధాకృష్ణ, ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షులుగా నరసింహ యాదవ్,ఓబీసీ మోర్చా డివిజన్ ప్రధాన కార్యదర్శిగా రాజు గౌడ్, ఉపాధ్యక్షులుగా నరసింహ చారి,కోశాధికారిగా పవన్ కుమార్,కార్యదర్శులుగా శేఖర్ ముదిరాజ్ నాగేశ్వర రావు,శ్రీనివాస్,యువ మోర్చా డివిజన్ అధ్యక్షులుగా మహేష్ గౌడ్, యువ మోర్చా డివిజన్ ప్రధాన కార్యదర్శిగా బాలరాజు, ఉపాధ్యక్షులుగా వినయ్ కుమార్, కార్యదర్శిగా దత్తాత్రేయ, మహేష్ యాదవ్ నియమితులైనారు. వారికి హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, డివిజన్ బీజేపీ ఇంచార్జ్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు మూల అనిల్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు దేవాల్ యాదవ్, మహిళా మోర్చా నాయకురాలు వినయ,జిల్లా మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు చేతులమీదుగా నియామక పత్రాలు స్వీకరించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా:– రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు,

హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఇంచార్జ్ అనిల్ గౌడ్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ హఫీజ్ పేట్ డివిజన్‌లో పూర్తి స్థాయిలో పోలింగ్ బూత్ కమిటీ ఏర్పాటు చేయాలి, సంస్థాగతంగా నిర్వహించవలసిన వివిధ కమిటీలు తక్కువ సమయంలో పూర్తిచేసుకొని, జిహెచ్ఎంసి ఎన్నికల సమయానికి హఫీజ్ పేట్ డివిజన్‌లో బీజేపీ పూర్తి స్థాయిలో సిద్ధం కావాలి, బీజేపీ పార్టీ ఫ్యామిలీ పార్టీ కాదు, బీజేపీ పార్టీ సిద్ధాంతాల కోసం, భారత దేశం కోసం, దేశ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తుంది అని అన్నారు. హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ...బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం మరియు శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జ్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ సూచన మేరకు డివిజన్ స్థాయిలో ప్రతీ బీజేపీ కార్యక్రమాలు మరియు స్థానిక సమస్యలపై పోరాటం చేసి,సమస్యలను పరిష్కరించే విధంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ పనిచేసిందని, రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి డివిజన్‌లో బీజేపీ బలోపేతం చేసే విధంగా కృషి చేస్తామని చెప్పారు,ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దేవాల్ యాదవ్, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి, మహిళా మోర్చా నాయకురాలు వినయ,మాజీ అధ్యకులు శ్రీధర్ రావు, మాజీ కౌన్సిలర్ రమణయ్య,బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు, బీజేపీ మహిళా నాయకురాలు పార్వతి,డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు,ప్రసాద్ పాత్రో శివాజీ,డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్, కార్యదర్శి రాజు యాదవ్, ఇతర పదాధికారులు, డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు, శక్తీ కేంద్రం ప్రముఖ్, ప్రభారీలు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## నేరాల నివారణ ప్రజా భద్రతను బలోపేతం చేయాలి

– సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జీ వెంకట్



**మోమిన్ పేట్ అక్టోబర్ 12 ప్రజాజ్యోతి :** నేరాల నివారణ ప్రజా భద్రతను బలోపేతం చేయడానికి పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జీ వెంకట్ అన్నారు ఆదివారం ఆయన మాట్లాడుతూ చిన్న పెద్ద వ్యాపార సంస్థలు బ్యాంకులు పెట్రోల్ బంకులు దుకాణాలు విద్యాసంస్థలు ఇల్లు వ్యాపార ప్రదేశాలు వీధులు కాలనీల వద్ద సీసీ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ శాఖ సూచించారు సీసీ కెమెరాలు నేటి కాలంలో నేర నియంత్రణ తో అత్యంత సమర్థవంతమైన ఆయుధంగా మారాయని అన్నారు వీటి ద్వారా నేరాలు జరిగే అవకాశం తగ్గుతుందని నేరాలు జరిగితే నిందితులను త్వరగా గుర్తించేందుకు సహాయపడుతుందని ప్రజలలో భద్రతాభావం పెరుగుతుందని పోలీస్ శాఖ నివారణలకు విలువైన ఆధారాలు లభిస్తాయని రహదారులు బస్తీలు మార్కెట్లు పబ్లిక్ ప్రదేశాలలో చట్ట శాంతి కాపాడటానికి దోహదపడతాయని అన్నారు సీసీ కెమెరాలను ఎక్కడ ఎలా ఏర్పాటు చేయాలో సంబంధిత ఎస్సైలు వీటి అధికారులు ప్రజలకు మార్గదర్శకత్వం అందిస్తారని అన్నారు అవసరమైతే పోలీస్ శాఖ సాంకేతిక బృందం కూడా సలహాలు ఇస్తుందని తెలిపారు అందువల్ల ప్రతి పౌరుడు తన ప్రాంత భద్రత కోసం ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు ప్రతి ఇంటికి కెమెరా ప్రతి వీధికి భద్రత కవచం అనే నినాదంతో నేరాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రయాణికుల ఇబ్బందులను తొలగించడానికి రోడ్డు ప్యాచ్ వర్క్ మొదలు



**మోమిన్ పెట్ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** కృషితో మోమిన్ పేట్ మండల కేంద్రం నుండి చీమలదరి గ్రామం వరకు గత పది సంవత్సరాల నుండి అధ్వానంగా మారిన రోడ్డు పరిస్థితిపై స్పీకర్ దృష్టికి తీసుకెళ్లి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించడానికి రోడ్డు ప్యాచ్ వర్క్‌ని మొదలుపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను వేయించాలి

– కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్






**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** పిల్లలకు పోలియో సోకకుండా వారి నిండు జీవితానికి రక్షణగా తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు లింగంపల్లి విలేజ్ బస్తీ దావఖానాలో స్థానికంగా నివసిస్తున్న పేద ప్రజల పిల్లలకు డీఎం & హెచ్ ఓ డాక్టర్ లలితా దేవి తో కలిసి పోలియో టీకాను వేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా నూతనంగా రంగారెడ్డి జిల్లా మెడికల్ & హెల్త్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన లలితాదేవి గారిని శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పల్స్ చుక్కలు వేయించేల చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉమా దీపిక, డాక్టర్ మొహమ్మద్ ఆవేజ్, హీన, డాక్టర్ సమీన, డాక్టర్ జ్యోత్స్న, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, నర్సింహా, సైదులు యాదవ్, మహేష్, సాయి, రాకేష్, శరణ్, ముంతాజ్ బేగం, సరోజిని శ్యామల హాస్పిటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ హోప్ ఫౌండేషన్ సేవలు అద్భుతం

– స్టేట్ బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మర్రి భాస్కర్
– పల్స్ పోలియో వాలంటరీలకు భోజనాలు అందచేత




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి ఆరోగ్య కేంద్ర పరిధిలో వాలంటీర్లుగా పనిచేస్తున్న 700 వాలంటరీలకు లయన్ క్లబ్ ఆఫ్ హోప్, హోప్ ఫౌండేషన్ ఉదయం టిఫిన్స్‌తో పాటు మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మర్రి భాస్కర్ , హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తో కలిసి భోజనాలను అందచేశారు. హోప్ ఫౌండేషన్ ద్వారా వాలంటీర్లకు భోజన సదుపాయాలు కల్పించడం పట్ల కొండ విజయ్ కుమార్ ని అభినందించారు. శేరిలింగంపల్లి పరిధిలో 133 కేంద్రాలకు భోజనాలను అందించడం పట్ల వైద్య అధికారులు ప్రత్యేక ధన్యవాదాలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు బర్క మల్లేష్ యాదవ్, మారం ప్రసాద్, సింఘదాసరి రాజశేఖర్, వడ్ల విష్ణు మూర్తి, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

### - మద్దుట్ల గ్రామంలో ఘటన

మల్యాల ,అక్టోబర్ 12, ప్రజాజ్యోతి:
పిల్లలు పుట్టలేదని బాధతో మద్యానికి బానిసైన వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్యాల మండలం మద్దుట్ల



గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మద్దుట్ల గ్రామానికి చెందిన ఉప్పు శంకర్ వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు .అతనికి శిరీష తో వివాహం జరిగింది. వివాహం జరిగి ఆరు సంవత్సరాల కాలం గడిచిన పిల్లలు పుట్టకపోవడంతో మద్యానికి బానిసై శంకర్ శనివారం అర్ధరాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో తాడుతో ఉరివేసుకొని మరణించాడు. మృతుని భార్య ఉప్పు శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## శ్రీనివాసుల సేవ సమితిచే రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్, అక్టోబర్ 12, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని పురానిపేట శ్రీ రాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీనివాస నామ దేయుల సేవ సమితి వారి ఆధ్వర్యంలో అక్టోబరు 26 న కరీంనగర్ లో తలసేమియా బాధితుల కొరకు నిర్వహించే మేఘ రక్తదాన శిబిరం పోస్టర్ ని



జగిత్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ లో ఏ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న రాజేషున శ్రీనివాస్ చేస్తులమీదుగా రక్తదాన పోస్టర్ ని ఆవిష్కరించారు ఈ రక్త దాన శిబిరంలో ప్రతి ఒక్కరు పాల్గొన వచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా శ్రీనివాస నామ దేయులు పాలుగొన్నారు

## బియ్యం వితరణ చేసిన మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 12( ప్రజా జ్యోతి)
సిరిసిల్ల పట్టణం 36 వ వార్డు వెంకంపేటకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చిప్పల సత్యవ్వ గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా 36 వ వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి ఆదివారం



నాడు వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరచి తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం వస్తాను అందజేశారు ఈ కార్యక్రమంలో
ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్,కొక్కుల నర్సయ్య,కోడూరి మల్లేశం, గోక లక్ష్మిరాజం, చిప్పల శ్రీనివాస్, జగిత్యాల దేవయ్య, కుటుంబ సభ్యులు చిప్పల రాజు పాల్గొన్నారు

## రాజరాజేశ్వర స్వామి దర్శనాన్ని ప్రజలకు దూరంగా చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం

### భాజపా ప్రధాన కార్యదర్శి గోపికిష్ణ

ముస్తాబాద్: అక్టోబర్ 12 ( ప్రజా జ్యోతి )
భారతీయ జనతాపార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో,మండల ప్రధానకార్యదర్శి ఎడునూరి గోపికిష్ణ, అధ్యక్షతన ఆదివారం రోజున. వేములవాడ రాజన్న గుడి పునర్నిర్మాణము లో భాగంగా రాజన్న గుడి మూసివేసి బీమేశ్వరా



ఆలయానికి మల్లింపు చేశారు, రాజన్న మొక్కులు రాజన్నకే చెల్లించాలి గాని భీమన్నకు ఎలా చెల్లిస్తారు? రాజరాజేశ్వర స్వామి దర్శనాన్ని ప్రజలకు దూరం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ రాజన్న దర్శనాలు బంద్ చేస్తే హిందువుల మనోభావాలు దెబ్బతింటాయి, అలాగే ఆగమనశాస్త్ర ప్రకారం హిందూదేవాలయంలో గోరీలు ఉండటం కూడా అపవిత్రం. అందుకే వేములవాడ దేవస్థానం లోపల ఉన్నదర్గాని వెంటనే తొలగించి,హిందూ ధర్మాన్ని, సనాతన ధర్మాన్ని కాపాడాలని లేని పక్షంలో హిందువులందరితో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, స్థానిక కాంగ్రెస్ నాయకులని హెచ్చరించడం జరిగింది.

# బిసిలపై కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంది కపట ప్రేమ

### చెల్లదని తెలిసి జీవో తో కోర్టుకు వెళ్లడం మూరత్వం
### బిసి సమాజంను ఓట్ల కోసం పావుగా వాడుకున్న కాంగ్రెస్ పార్టీ
### జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల రూరల్, అక్టోబర్ 12,ప్రజాజ్యోతి
జగిత్యాల మండలం వెల్దుర్తి గ్రామంలో నిర్వహించిన సమావేశం లో మాట్లాడుతూ బిసి ల పట్ల కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం వ్యవహరిస్తున్న కపట ప్రేమ హైకోర్టు తీర్పుతో బయటపడిందని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు.కామారెడ్డి డిక్ల రేషన్ తో బిసి సమాజాన్ని అయోమయం కు గురి చేసిందన్నారు. బిసి కులాలను ఆశల పల్లకిలో నెట్టి, చెల్లని జీవోతో బిసి సమాజం తో చెలగాటం ఆడిందన్నారు. క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు నాయకులుగా ఎదిగే అవకాశం పోగొట్టిందని, కేవలం స్వార్థ రాజకీయ ప్రయోజనం కొరకే బిసిలను వాడుకుందని ఆరోపించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో బిసిల కోసం కాంగ్రెస్ చేసిన అభివృద్ధి, సంక్షేమం శూన్యం అని అన్నారు. గవర్నర్ దగ్గర, అటు రాష్ట్రపతి దగ్గర బిల్లు పెండింగ్ లో ఉండగా జీవో 9 తో ఎన్నికలకి ఎలా వెళ్తారనే సోయి అటు ప్రభుత్వం కు, ఇటు ప్రభుత్వ, పార్టీ పెద్దలకు, సలహాదారులకు లేకపోవడం విచారకరం అన్నారు. కేవలం బిసి ల ఉద్ధరణ కు తామేమో చేస్తున్నామన్న భ్రమను కల్పించేందుకు కుప్పి గంతులు వేసి మభ్య పెట్టాలని చూసిన వ్యూహం బెడిసి కొట్టిందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం హయాంలో బిసి ల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెడితే కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక ఆ పథకాలు కనుమరుగయ్యాయని విమర్శించారు. గంగపుత్ర, ముదిరాజ్ లకు సంబంధించిన చేపల పంపిణీ నేటికీ అరంభం కాకపోవడమే ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం అని అన్నారు.



గౌడన్న లకు చెట్టు పన్ను మాఫీ చేసి, ప్రమాదవశత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు బీమా కల్పించి, గొల్ల కురుమలకు గొర్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు.బిసి ల విద్యకై అప్పటి కేసీఆర్ ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు గురుకులాలను ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్య, భోజనం అందించిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. బిసిలకు రాజ్యాంగ పరంగా హక్కులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని, కానీ సుప్రీం కోర్ట్ నెపంతో మరోమారు ఎన్నికల వాయిదా కోసం ప్రభుత్వమే కృషి చెయ్యడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా బిసి సమాజం మేల్కొని కాంగ్రెస్ కపట వైఖరిని గమనించాలని కోరారు. బిసిలా చైతన్యం తోనే రాజ్యాధికారం సాధ్యమని, ఆ దిశగా బిసి సమాజం ముందుకు సాగాల్సిన అవసరం ఏంతైనా ఉ ందన్నారు. బిసి రిజర్వేషన్ ల విషయం లో కొంత మంది బిసి నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం కు అనుకూలంగా వ్యవహరించడం వివకరమని, బిసి సమాజం కు పోరాటం కు సిద్ధం అవ్వాలని అన్నారు. పరిపాలన చేత గాక ప్రతిపక్షాలపై నిందలు వేయడమూ ప్రజా కోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ఎప్పటికైనా తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష అని అన్నారు. ఈ సమావేశం లో మండల అధ్యక్షుడు ఆనంద్ రావు మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్ నాయకులు బండేల శేఖర్ మహేష్ గౌడ్ రాకేష్ వెంకటేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ కౌన్సిల్ సభ్యుల సర్వ సభ్య సమావేశం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్
### సిపిఎస్ రద్దు కొరకు కృషి చేస్తా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, అక్టోబర్12, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎల్ జీ గార్డెన్స్ లో పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు 2925 అక్టోబర్12 ఆదివారం రోజున స్థానిక ఎల్జి గార్డెన్ జగిత్యాలలో పి ఆర్ టి యు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు కొరకు కృషి చేస్తానని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు అలాగే ఉపాధ్యాయ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తానని వారన్నారు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కొరకు కృషి చేస్తానని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 30 వేల మంది ఉ పాధ్యాయులకు పదోన్నతి కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే అని వారన్నారు ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథి పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేస్తుందని అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ నెలవారీగా 700 కోట్లు ఆర్థిక శాఖ విడుదల చేసే విధంగా ప్రభుత్వంపై



మాట్లాడుతూ త్వరలోనే ఉద్యోగ ఉ పాధ్యాయులకు క్యాష్ లెస్ హెల్త్ స్కీము వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతుందని వారు అన్నారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ టెట్ పై రాష్ట్ర ఒత్తిడి తెస్తామని వారన్నారు కరీంనగర్ ఉ పాధ్యాయ శాసనమండలికి పోటీ చేసిన అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఇటీవల పదోన్నతి పొందిన 153 మంది ఉ పాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## కొత్తపెల్లి లో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ.

గంభీరావుపేట్ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)
గంభీరావుపేట్ మండల్ కొత్త పెల్లి గ్రామంలో ముదిరాజ్ గ్రామ శాఖ అధ్యక్షులు పెరుమిల్ల గోపయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు గంభీరావుపేట్ మండలం అధ్యక్షులు చాత్రబోయిన లక్ష్మణ్ ఉపాధ్యక్షులు మచ్చా ఆనందం క్యాషియర్ తోక దేవదాస్ కమిటీ సభ్యులు జజ్జరి రమేష్ చాత్రేయిని బాలయ్య ముచ్చర్ల రాములు రాజు మధు జిల్లా ఉపాధ్యక్షులు శివాజీ దేవేందర్ కార్యదర్శి పెరిమిల్లి రమేష్ ముఖ్యఅతిథిగా ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శన్న లు వివిధ గ్రామాల



అధ్యక్షులు గ్రామ సభ్యులు హాజరయ్యారు

## గుంతలు,బురదతో సైనిక్ స్కూల్ దారి

చొప్పదండి, అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం కొలిమికుంట నుండి దాదాపు రెండు కిలోమీటర్ ల దూరం ఉన్న సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసి దాదాపు పది సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు స్కూలుకు సంబంధించిన రహదారి గుంతల మయంతో ఉ న్నా దాని బాగోగులు పట్టించుకునే వారే కరువయ్యారని కొలిమికుంట మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు అమరగాని రాజ్ కుమార్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులను చిన్నచూపు చూస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆరోపించారు.కాంగ్రెస్, బీజెపి ప్రభుత్వాలు ఇంతవరకు కొలిమికుంట గ్రామాన్ని గాని, స్కూల్ లని గాని ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. సైనిక్ స్కూల్ రహదారి గుంతలు, బురదతో పాటు రాత్రి



సమయంలో వీధి దీపాలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రైతులు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, స్థానిక మండల నాయకులు చొరవ తీసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన.

### సింగిల్ విండో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి...

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)
ఈరోజు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తిమ్మాపూర్ ఆధ్వర్యంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తిమ్మాపూర్, గొల్లపల్లి, గుండారం కేంద్రాలను ప్రారంభించిన సంఘ వైస్ చైర్మన్



కృష్ణమూర్తి, %రావీజ% చైర్మన్ సబేరా బేగం గార్ల చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్లో అమ్మి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర గ్రేడ్ కు 2389/-, గ్రేడ్ - %డీ% 2369/- పొందాలని దళారులను నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు:పెంజర్ల నారాయణ ,అందె గంగవ్వ, అందె గంగవ్వ, గుర్రాల సత్తిరెడ్డి, మన వేణి లక్ష్మణ్, గుగులోత్ నరహరి %రావీజ% వైస్ చైర్మన్ గుండెడి రాం రెడ్డి, నాయకులు: షేక్ గౌస్, దొమ్మాటి నరసయ్య, చేపూరి రాజేశం , తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ పడగల రవీందర్, మెండె శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ సూడిద రాజేందర్ , నర్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మటి నరసయ్య మాజీ సర్పంచ్ కదిరి శ్రీనివాస్ జజ్జరి దేవేందర్ గోగూరి శ్రీనివాసరెడ్డి జబ్బార్ గుడ్ల శ్రీనివాస్ సంఘ సెక్రటరీ కొండ శశివర్ధన్ గౌడ్ సెంటర్ ఇన్చార్జులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ...

బి ఆర్ ఎస్ నాయకులు ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి, హరిదాస్ నగర్ అల్మాస్పూర్ లో ఆదివారం రోజు టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను చెప్పి మోసం చేసి బాకీ పడిన గ్యారెంటీ కార్డుతో ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. పూర్తి వివరాలను ప్రతి ఓటరుకు, ప్రతి ఇంటిలో అవగాహన కల్పిస్తూ బాకీ కార్డును



పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు ,తిమ్మాపూర్ సింగిల్ విండో డైరెక్టర్ పెంజర్ల నారాయణ యాదవ్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు అంద సురేష్, కోర్రె అనిల్ కుమార్ దేవా రెడ్డి పాల్గొన్నారు.

## సహకార సంఘం పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ముస్తాబాద్: అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి )
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని సహకార సంఘ పరిధిలోని ముస్తాబాద్ మోరాయిపల్లె, చిప్పలపల్లి గ్రామంలో. ఆదివారం రోజున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం అధ్యక్షులు శ్రీ అన్నం రాజేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ



చైర్మన్ తలారి రాణి. సర్పంలు.ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆదివారం ప్రారంభించారు, ప్రతి రైతు కొనుగోలు కేంద్రంలోని ధాన్యం కొనుగోలు చేయాలని గిట్టబాటి ధర పొందాలని అన్నారు, ఈ కార్యక్రమంలో లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్ల బాల్ రెడ్డి, సెస్ డైరెక్ట్ అంజిరెడ్డి, సహకారా సంఘ డైరెక్టర్లు పేంజర్ల బల్లెలు,ఆరుట్ల భాగ్యమ్మ,మిడిదొడ్డి దేవేందర్ ,కొండం వేణుగోపాల్ రెడ్డి, గాడిచెర్ల రామచంద్రం, ఏఎంసి డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు..

## మల్లారెడ్డి పేట గ్రామం లో ఎక్సజ్ ఎస్సై కి ఘన సన్మానం

గంభీరావుపేట్అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి).
గంభీరావుపేట్ మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన మెతుకు రాములు కళావతి కుమారుడు మెతుకు సంతోష్ కుమార్ గ్రూప్2 ఎక్స్ ఎన్ ఎస్ ఐ గా సెలెక్ట్ అయ్యాడు ఇతను చిన్నప్పటినుండి గవర్నమెంట్ స్కూల్లో చదివి ఎస్సైగా సెలెక్ట్



అయ్యాడు మల్లారెడ్డి పేట గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో ముదిరాజ్ మండల సంఘం గంభీరావు పేట సంతోష్ కుమార్ ని శాలువా లాతో సన్మానం చేయడం చేశారు ఇట్టి కార్యక్రమ మండల అధ్యక్షులు చాత్రబోయిన లక్ష్మణ్ ఉపాధ్యక్షులు మచ్చ ఆనందం ప్రధాన కార్యదర్శి పిట్ల బాలు క్యాషియర్ తోక దేవదాస్ సీనియర్ నాయకులు రంగు దేవయ్య జజ్జరి రమేష్ తదితరులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం మరి ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్స హనుమన్లు హాజరయ్యారు

# గుంతలు,బురదతో సైనిక్ స్కూల్ దారి

చొప్పదండి, అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం కొలిమికుంట నుండి దాదాపు రెండు కిలోమీటర్ల దూరం ఉన్న సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసి దాదాపు పది సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు స్కూలుకు సంబంధించిన రహదారి గుంతల మయంతో ఉన్నా దాని బాగోగులు పట్టించుకునే







వారే కరువయ్యారని కొలిమికుంట మాజీ బిఆర్ఎస్ అధ్యక్షుడు అమరగాని రాజ్ కుమార్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులను చిన్నచూపు చూస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆరోపించారు.కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు ఇంతవరకు కొలిమికుంట గ్రామాన్ని గాని, స్కూల్ లని గాని ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. సైనిక్ స్కూల్ రహదారి గుంతలు, బురదతో పాటు రాత్రి సమయంలో వీధి దీపాలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రైతులు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, స్థానిక మండల నాయకులు చొరవ తీసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఓటు చోరీ సంతకాల సేకరణ చేపట్టిన నాయకులు రఘునాధపాలెం ప్రజా జ్యోతి

దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపా డేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన 'ఓటు చోరీ సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజా ఉ





ద్యమ రూపం దాల్చాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రఘునాధపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో ఆదివారం భారీ ఎత్తున గ్రామలో 600 పైగా సంతకాలు సేకరణ చేపట్టిన నాయకులు ప్రతీ గ్రామంలో వీధి వార్డులు పరిధిలో బూతుకు 200 చొప్పున ఇంటిం టికీ తిరిగి సంతకాలు సేకరించి ప్రజలను చైతన్యప రచాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇప్పించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు జరిపిస్తుం దని,గ్రామస్తులకు బిజెపి చేస్తున్న ఓటు చోరీపై జరుగుతున్న పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని వివరిస్తున్న నాయకులు సంతకాల సేకరణలో కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి అమూల్య సేవలు అందించింది రాం రెడ్డి దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి అక్టోబర్12(ప్రజా జ్యోతి)
కీర్తిశేషులు మాజీ మంత్రివర్యులు, పెద్దలు రాం రెడ్డి దామోదర్ రెడ్డి



ఇటీవల మృతి చెందినారు. ఆదివారం ఆయన దశదినకర్మ కావడంతో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవటం,సత్తుపల్లి శాసనసభ్యురాలు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ తరఫున అమూల్యమైన సేవలు రాం రెడ్డి బ్రదర్స్ అందించారని, ఎన్నో సేవలు చేశారని, మా కుటుంబానికి వాళ్లకు మంచి సాన్నిహిత్యం ఉండేదని, వారి సేవలు రాష్ట్ర ప్రజలు మరువ లేకుండా ఉన్నారని, అలాంటివారు లేకపోవడం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు,కార్పొరేషన్ చైర్మన్ లు,సహచర ఎమ్మెల్యేలు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఓటు చోరీ తోనే బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కింది... మట్టా దయానంద్.

సత్తుపల్లి అక్టోబర్12(ప్రజా జ్యోతి)

ఓట్ చోరీ తోనే బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కింది అని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువ్వాల్ల దుర్గా ప్రసాద్ అన్నారు. ఆదివారం ఓట్ చోరీపై నియోజకవర్గ ముఖ్య నాయకుల తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజల ఓటును తారుమారు చేసి, లేకుండా చేసి, వారికి అనుకూలమైన ఓట్లు మాత్రమే ఉంచుకొని దొంగ దారిలో వారు గద్దెన ఎక్కినారని అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఓట్ చోరీ ప్రజలకు వివరించి, ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని, ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు తో సేకరించి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమర్పిస్తామని తీసుకుంటామని అన్నారు. ఈరోజు నుండే మనందరి ప్రియతమ నేత రాహుల్ గాంధీ



అన్నారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి ద్వారా ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో బిజెపి మోసాన్ని ఎండగట్టి, వారు చేసిన తప్పులను దేశ ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలని, ప్రజలకు పిలుపునిచ్చారు. ఓటు చోరీపై గ్రామంలోని ప్రతి ఇంటింటికి వారి సంతకాలు సేకరించి, దరఖాస్తుల దేశ ప్రధానమంత్రి అవటానికి కంకణం కట్టుకోవాలని,కార్యకర్తలు అందరూ పనిచేసి,రాహుల్ గాంధీకి ప్రధానమంత్రి పదవి వచ్చేంతవరకు కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, వేంసూర్,పెనుబల్లి,కల్లూరు, తల్లాడ,మండల కాంగ్రెస్ నాయకులు మహిళా యూత్,యన్ ఎస్ యు ఐ నాయకులు ఉన్నారు.

# ఘనంగా కొమరం భీమ్ 85వ వర్ధంతి

### డాక్టర్ అరుణ్ పై పెట్టిన కేసును కొట్టివేయాలి

### తుడుం దెబ్బ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కల్తి సత్యనారాయణ డిమాండ్

టేకులపల్లి,అక్టోబర్12,ప్రజాజ్యోతి:

కొమురం భీమ్ 85 వ వర్ధంతిని తుడుందెబ్బ జాతీయ కో కన్వీనర్ రాష్ట్ర జెఎసి కల్తీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం టేకులపల్లి బస్టాండ్ సెంటర్లోని కొమురం భీమ్ విగ్రహానికి పూల మాల వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా జల్ జమీన్ జంగిల్ నినాదంతో కొమురం భీం ఆదివాసీల తరపున అలుపెరగని పోరాటం చేశారని ఆదివాసీలకు ఆనాడే పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. అడవితల్లిని నమ్ముకొని అతి సామాన్యమైన జీవనం కొనసాగిస్తూ, గోండులుగా జీవనాన్ని గడిపేవారు. చుట్టుపక్కల కేరమెరీ మండల సుర్ధపూర్ పరిసరాల్లో రెండు కొండలమధ్య జోడేఘాట్ లో ఆ భూములన్నీ కలిసి 12 గ్రామాలుగా రూపాంతరం చెందాయి అని తెలిపారు. 300 మంది గిరిజనులకు గిరిలా పోరాటాలు,యుద్ధ విద్యలు నేర్పి, వారందరూ కలిసి ఆసిఫాబాద్ కలెక్టర్కు తమ భూములకు పట్టాలు కావాలని అర్జీ పెట్టుకున్నారు. స్పందన కరువు కావడంతో ఆయుధం పట్టకతప్పలేదు భీమ్ నాయకత్వంలో జోడెన్ గాట్ కేంద్రంగా గెరిల్లా పోరాటాలు1940 సెప్టెంబర్ 10 అశ్వయుజ పౌర్ణమి రోజు ఆసిఫాబాద్ తాసిల్దారు నైజాం సైన్యాన్ని వెంటబెట్టుకొని భీమ్ కొరకు గాలింపుచర్యలు చేపట్టి కొమరం భీమ్ హత్య కుట్రలు చేశారు. సైన్యం ఆశపెట్టిన ప్రతిఫలానికి లొంగిపోయిన ఒక ద్రోహి కుర్ద్ పటేల్ అని భీమ్ అనుచరుడు నిద్రిస్తున్న కొమరం భీం పై తూటాల వర్షం




కురిపించటం వలన భీమ్ అక్కడికక్కడే మరణించారు అని ఆయన తెలిపారు. అదేవిధంగా 1/70, పెసా చట్టం అమలు చేయాలని, ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఆనాడు నిజాం పాలనకు వ్యతిరేకంగా విరచిత పోరాటాన్ని కొమురం భీం చేశారని ఆయన సేవలను కొనియాడారు. సెప్టెంబర్ 28న భద్రాచలం ధర్మ యుద్ధం ఆ సభ ఆదివాసి జన సమూహాన్ని చూసి తట్టుకోలేక కొందరు లంబాడి నాయకులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ పై తప్పుడు కేసులు పెడుతూ ఆదివాసుల ఉద్యమాని అణచివేయడానికి కుట్రలు పన్నుతున్నారని వారు భయపడితే భయపడేది లేదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అరుణ్ పై పెట్టిన కేసులను తక్షణమే కొట్టివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టుకు సమర్పించిన నివేదిక సంబంధించిన సమాధానాలు తెలపాలని వారన్నారు. లేనిపక్షంలో తుడుం దెబ్బ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడే రామకృష్ణ మండల తుడుందెబ్బ కోశాధికారి, ఈసాల రవి దొర, మాడే నవీన్, వాసం అనిల్, వాసం శ్రీను, పూణెం దేవరాజు, పూణే వెంకటేశ్వర్లు, మోకాళ్ళ రవీందర్, ముడిగా హరీష్, పూణెం నాగరాజ్, ఈసం సత్యం తదితరులు పాల్గొన్నారు.

# లాభాల పంట పండించండి

- ప్రభుత్వం అండగా ఉంటుంది
- ఆయిల్ ఫామ్ సాగుతో ...రైతుకు ఆర్థిక భరోసా
- ఆయిల్ ఫామ్ సాగుతో దేశం స్వయం సమృద్ధి చెందుతుంది
- దేశంలోనే పామాయిల్ పంటకు రోల్ మోడల్ గా తెలంగాణ మారుతుంది
- 3 లక్షల మెట్రిక్ టన్నుల ఫ్రూట్ బంచ్ క్రస్సింగ్ సాధించిన ఆయిల్ ఫేడ్ అధికారులకు అభినందనలు
- ఆయిల్ ఫామ్ రైతుకు అన్ని విధాలా సహాయం అందిస్తాం

అశ్వారావుపేట, దమ్మపేట, అక్టోబర్ 12, ప్రజాజ్యోతి :
తెలంగాణ రాష్ట్రంలో కొలువుతీరిన ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ అవసరమైన పూర్తి సహకారం అందిస్తుందని, రైతులు వ్యవసాయంలో లాభాల పంట పండించాలని అందుకు ఆయిల్ ఫామ్ సాగును ఎంచుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దమ్మపేట మండలంలోని అప్పారావుపేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ వద్ద 2024- 25 ఫ్రూట్ ఇయర్ లో అక్టోబర్ 11వ తేదీ నాటికి 3 లక్షల మెట్రిక్ టన్నుల ప్రాసెసింగ్ పూర్తి చేయడంతో పామాయిల్ ప్రాసెసింగ్, సాధించిన విజయాలపై రైతులతో రైతు సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తుమ్మల మాట్లాడుతూ దేశంలోనే పామాయిల్ పంటకు రోల్ మోడల్ గా తెలంగాణ మారుతుందని, ఆయిల్ ఫామ్ సాగు చేసే ప్రతి రైతుకు ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. రాష్ట్రంలోనే 31 జిల్లాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు సాధించిందని రైతులు ఆయిల్ ఫామ్ సాగును పెంచుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసుకుంటున్న రైతులకు ప్రభుత్వం సబ్సిడీలను అందిస్తుందని, పెరుగుతున్న పామాయిల్ సాగు ను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ప్రతి దగ్గర ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలను నిర్మిస్తున్నామన్నారు. పామాయిల్ పంట అంటే ఎక్కువ కాలం రైతుకు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని, ఇతర నూనె పంటల కంటే అధిక దిగుబడి వస్తుందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు పామాయిల్ మొక్కలు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు అవసరమైన సలహాలు సూచనలు అందిస్తూ వారికి అవగాహన కల్పించాలన్నారు. ఒక్క ఏడాదిలో 3 లక్షల టన్నులకు పైగా ప్రాసెసింగ్ జరిగిందంటే ఆయిల్ ఫామ్ యాజమాన్యంతో పాటు రైతుల సహకారం కూడా పూర్తిగా ఉందన్నారు. ఆయిల్ ఫాం సాగు యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం, అంతర పంటల సాగుతో దిగుబడి, లాభాల గురించి ఆదర్శ రైతులతో కొత్తగా పంట వేసే రైతులకు సలహాలు, సూచనలు అందించేలా ఆయిల్ ఫేడ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాల ను టార్గెట్



గా పెట్టుకుని ఆయిల్ ఫామ్ ను సాగు చేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. పురుగుమందులు ఎక్కువగా వాడడం, యూరియాను అధిక మోతాదులో పంటకు అందించడం వల్ల ఆ విష ప్రభావంతో క్యాన్సర్ ప్రబలే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారన్నారు. పంజాబ్ రాష్ట్ర రైతులను ఉదాహరణగా తీసుకొని ప్రతి రైతు అవసరమైన మేరకే పంటకు ఎరువులు అందించేలా చూసుకోవాలన్నారు. నియోజకవర్గ రైతులు ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారు.. ఎమ్మెల్యే జారే తొలి నుంచి ఆయిల్ ఫామ్ పంటకు అశ్వారావుపేట నియోజకవర్గం ఆదర్శంగా నిలిచిందని రైతులు పామాయిల్ పంట ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. ఆయిల్ ఫామ్ రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారాలు అందిస్తుందని పామాయిల్ పంటను వేసుకోవడం ద్వారా సుదీర్ఘకాలం నికర ఆదాయం పొందవచ్చన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు సంక్షేమానికి, వారు ఆర్థికంగా నిలబడేందుకు ఆయిల్ ఫామ్ పంట వేసుకునేందుకు, రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం పంట వేసేలా ప్రోత్సహిస్తున్నారన్నారు. అందుకు రైతుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. పామాయిల్ పంట వేస్తే మీకు ఆర్థిక అండ ఉన్నట్టే... ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారు అంటే వారికి ఆర్థికంగా అండ దొరికినట్టేనని ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేసుకుంటే అధిక లాభాలను పొందేందుకు దారి వేసుకున్నట్టేనన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగును పెంచుకుంటున్నారని, వారికి ఇబ్బంది లేకుండా మెరుగైన సాంకేతికతతో ఫ్యాక్టరీలను నిర్మిస్తున్నామన్నారు. రైతులకు మంచి ధర ఇచ్చేందుకు ఆయిల్ ఫేడ్ పూర్తి సహకారం అందిస్తుందని అందుకు హామీ ఇస్తున్నామన్నారు.

రైతులు అధునాతన పద్ధతులను పాటించాలి... కలెక్టర్ జితేష్ వి పాటిల్

ఆయిల్ ఫామ్ రైతులు అధునాతన



పద్ధతులను పాటించడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ప్రతి రైతు పంటపై పూర్తి అవగాహన పెంచుకుంటూ ఆదాయ స్థిరీకరణకు మార్గం వేసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేయడం ద్వారా రైతులు ప్రకృతికి కూడా మేలు చేసిన వారు అవుతారని, ఈ పంటలో అంతర్ పంటలు వేసుకొని నికర ఆదాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫేడ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, పలువురు రైతు సంఘం నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మట్టా ఆశీర్వాదం.

సత్తుపల్లి అక్టోబర్12(ప్రజా జ్యోతి)
పట్టణంలోని యత్తపు వెంకటేశ్వరరావు లక్ష్మీ సునీత వారి కుమార్తె కావ్య, శ్రావణ్ కుమార్ ల వివాహము సాయి



బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## సీతారాంపురంలో నూతన మసీదు ప్రారంభించిన ఎమ్మెల్యే జారే

- కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవండి: ఎమ్మెల్యే జారే ఆదినారాయణ
- అహింసా మార్గంలో జీవిద్దాం: సిపిఐ నేత సాబీర్ పాషా

ములకలపల్లి, అక్టోబర్ 12, ప్రజా జ్యోతి :
మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో దావత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.30 లక్షల ఖర్చుతో నిర్మించిన నూతన మసీదును ఆదివారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, "అహింసా మార్గంలో నడుస్తూ కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి



బాధ్యత. ఖురాన్ గ్రంథంలో మహమ్మద్ ప్రవక్త చెప్పినట్లుగా, సమాజంలో అందరూ సమానంగా జీవించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించడంలో మనందరం పాత్ర వహించాలి" అని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా మాట్లాడుతూ, "భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తించి, లౌకిక ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి మతపరమైన సౌభ్రాతృభావాన్ని పెంపొందించాలన్నారు. హింసకు తావులేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని అన్నారు."ఎదుటివారి బాధను మన బాధగా భావించి ఆదుకునే స్వభావం పెంపొందించుకోవాలన్నారు. తల్లిదండ్రులు, కుటుంబాన్ని గౌరవించాలి" అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు, జిల్లా నాయకులు బత్తుల అంజి, అంజమ్, సిపిఐ నేతలు ఎండీ యూసుఫ్, కుర్షిద్ అహ్మద్, గౌస్ పాషా, అహ్మద్ జానీ, తాజీద్దీన్, యూసుఫ్, రఫీ, ఆరిఫ్, సమీర్, సఫి, సున్నం ముత్తయ్య తదితరులు హాజరయ్యారు.

## సింగరేణి సూపర్ స్పెషాలిటీ క్యాంపుకు మంచి స్పందన

కొత్తగూడెం (సింగరేణి), అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించారు. హైదరాబాద్కు చెందిన డెక్కన్ హాస్పిటల్ నిపుణులు.. కార్డియాలజీ, న్యూరాలజీ, యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, నేప్రాలజీ విభాగాలకు చెందిన వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని





పరీక్షలు నిర్వహించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పదవీ విరమణ చేసిన సిబ్బంది సహా పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మొత్తం 143 మంది రోగులు ఈ క్యాంప్లో లబ్ధిపొందారు. అందులో కార్డియాలజీ విభాగంలో 51, 2%ణ% ఎకోలో 17, గ్యాస్ట్రో ఎంట్రాలజీ 23, న్యూరాలజీ 48, యూరాలజీ 17, నేప్రాలజీ 4 మంది రోగులు పరీక్షలు చేయించుకున్నారు. ఈ హెల్త్ క్యాంప్ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం ఆదేశాల మేరకు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో నిర్వహించారు. అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో ఈ సూపర్ స్పెషాలిటీ క్యాంప్ జరిగింది. ఈ కార్యక్రమంలో అనస్థీషియాలజిస్ట్ కాళేశ్వరరావు, హెల్త్ ఆఫీసర్ డా. లలిత, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ పి.బి. అవినాష్, మెయిన్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు సంస్థ తీసుకుంటున్న ఈ చర్యలు అభినందనీయమని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు

## బీసీ రిజర్వేషన్ల జీవో 9 అమలుకు కసరత్తు

**మొదటిపేజీ తరువాయి..**

కాగా ఈనెల 16న కేబినెట్ సమావేశం జరపాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిలో ప్రధానంగా ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు ప్రారంభించడంపై చర్చించే అవకాశం ఉంది. దీనితో పాటు వివిధ ప్రాజెక్టుల అంచనాలు పెంచడం, మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులు, తమ్మిడిహట్టి వద్ద నిర్మాణం, సమ్మక్క-సారక్క ఆనకట్ట, దేవాదుల ఆరో ప్యాకేజీ వంటి అంశాలపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది. కేబినెట్‌కు సమర్పించే అవకాశాలపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులతో చర్చించారు. గిగ్ వర్కర్ల సంక్షేమ చట్టం, టీ-ఫైబర్ విస్తరణ, మూసీ ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీకి సంబంధించిన అంశాలు మంత్రివర్గ భేటీలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 16న సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఇందులో మెట్రో రైలు ప్రాజెక్టు స్వాధీనం, ధాన్యం సేకరమ, ఎస్ఎల్ బీసీ సొరంగం పనుల పునఃప్రారంభం తదితర కీలకాంశాలపై చర్చింది నిర్ణయం తీసుకనే అవకాశం ఉంది. మంత్రిమండలి సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి శనివారం తన కార్యాలయ అధికారిలతో సమావేశం అయ్యారు.మెట్రో రైలు ప్రాజెక్టు నిర్వహణ సంస్థ ఆ బాధ్యతల నుంచి వైదొలుగుతున్నందున దాన్ని ప్రభుత్వ పరిధిలోకి తేవడం, గిగ్ వర్కర్ల సంక్షేమ చట్టం, టీ-ఫైబర్ విస్తరణ, మూసీ ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీకి సంబంధించిన అంశాలను మంత్రివర్గ సమావేశం ఎజెండాలో చేర్చారు. వివిధ ప్రాజెక్టుల అంచనాలు పెంచడం, మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు, తుమ్మిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం, సమ్మక్క-సారక్క ఆనకట్ట, దేవాదుల ఆరో ప్యాకేజీ వంటి అంశాలపైనా చర్చించే అవకాశం ఉంది. మంత్రిమండలికి నివేదించాల్సిన అంశాలను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులతో చర్చించి ఖరారు చేశారు.

## కారు కావాలా, బుల్డోజర్ కావాలా తేల్చుకోండి

**మొదటిపేజీ తరువాయి..**

ఎన్నికతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని చెప్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రస్తుతం రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్నది ఎవరో చెప్పాలన్నారు. ఎన్నికల్లో బుద్ధి చెపితేనే కాంగ్రెస్ పార్టీకి సోయి వస్తదన్నారు.రెండు సంవత్సరాల్లో సంపాదించిన మొత్తం అవినీతి సొమ్మును జూబ్లీహిల్స్ లో ఖర్చుపెడతారు.. కాంగ్రెస్ పార్టీ ఓటుకు 10000 ఇస్తుందన్నారు. బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి పనికిరాని పార్టీ అని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ బీజేపీలకు ఓటు వేస్తే మోరీలో వేసినట్లే అని ఫైర్ అయ్యారు. హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధి గాడిన పడాలి అంటే కేసీఆర్ తిరిగి సీఎం కావాల్సిందే నంటూ స్పష్టం చేశారు. అది జూబ్లీహిల్స్ నుంచి మొదలు కావాల్సిందేనని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు జూబ్లిహిల్స్ లో ఓడిస్తే.. ఎన్నికల సమయంలో ఇచ్చిన మోసపూరిత హామీలపై కాంగ్రెస్ కు బుద్ధి వస్తుందన్నారు.

కాంగ్రెస్ ఓడిపోతేనే నెలకు 4 వేల పెన్షన్లు వస్తాయని, ఎన్నికల కోసం చెప్పిన హామీలన్నీ అమలు అవుతాయన్నారు. ఒకవేళ కాంగ్రెస్‌కు ఓటు వేస్తే, ప్రజలను తాము మోసం చేసినా కూడా మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని కాంగ్రెస్ పార్టీ భావిస్తుందన్నారు.



ఆరు గ్యారంటీలు చెప్పి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు.అన్ని అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందన్నారు. ఈ రెండు సంవత్సరాలుగా ఒక్కటంటే ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయిందన్నారు. ఒక్క ఇల్లు కట్టలేదు, ఒక్క ఇటుక పెట్టలేదు, కానీ రెండు లక్షల 30 వేల కోట్ల రూపాయల అప్పుల్ని మాత్రం చేసిందన్నారు.గరీబోళ్ల ఇండ్లు ఎక్కడుంటే అక్కడికి బుల్డోజర్లు పంపించి, హైదరాబాద్‌లో ఇళ్లు కూలగొట్టిస్తున్నాడు రేవంత్ రెడ్డిని అని ఏకీపారేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలా, బుల్డోజర్ కావాలా నిర్ణయించుకోవాలన్నారు. కోర్టులు, చట్టబద్ధమైన డాక్యుమెంట్లు ఇవేవీ చూడకుండా పేదవాళ్ళ ఇండ్లపైన బుల్డోజర్లను రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నడిపిస్తున్నదన్నారు.అన్నీ తెలిసి కూడా బీసీ రిజర్వేషన్ల అంశంలో రేవంత్ రెడ్డి మోసం చేశాడన్నారు. పార్లమెంట్‌లో చేయాల్సిన చట్టం అసెంబ్లీలో చేస్తే చెల్లదని తెలుసు. ఇచ్చిన జీవోను కోర్టు కొట్టేస్తుందని కూడా తెలిసి మరీ బీసీ రిజర్వేషన్ల పేరుతో నాటకాలు ఆడి మోసం చేశాడన్నారు. అజారుద్దీన్‌కు ఇస్తామని చెప్పిన ఎమ్మెల్సీ కూడా ఆయనకు రాదని తెలుసు, కానీ ఆయనను కూడా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. ముస్లింలకు ఇస్తామని చెప్పిన స్మశానం విషయంలో కూడా మోసం చేశారన్నారు.తెలిసి మరీ ప్రజలను మోసం చేయడమే రేవంత్ రెడ్డి నైజమన్నారు. ఆయన నిజాయితీగా చెబుతూ మరీ మోసం చేస్తున్నాడన్నారు. ఆయన గతంలోనే ' మోసం చేసే వాళ్ళనే ప్రజలు నమ్ముతారని రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పిన విషయంను గుర్తు చేశారు. రెండు సంవత్సరాల్లో ఒక్కటంటే ఒక్క పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. కేవలం కేసీఆర్ గారి నామం జపం చేసి కాంగ్రెస్ కాలం గడిపేసిందని కేటీఆర్ ఎద్దేవాచేశారు.

# సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ బొడ్రాయి పండుగ నిర్వహించడం అభినందనీయం

**అన్ని రాజకీయ పార్టీలు,అన్ని కులాల పెద్దలు కలసి నిర్వహించడం అభినందనీయం**

**ఈ ఐక్యతను భవిష్యత్తులోనూ ఇలాగే కొనసాగించాలి**

**ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి, కమిటీ సభ్యులకు ధన్యవాదాలు**

**మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**

అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్12(ప్రజాజ్యోతి)

హైదరాబాదు నగరంలో హయత్ నగర్ అంతర్భాగమైన మన సంస్కృతి సాంప్రదాయాలను చక్కగా కాపాడుతూ అన్ని రాజకీయ పార్టీలు,అన్ని కులాల పెద్దలు ఏకతాటి పైకి వచ్చి బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట నియోజకవర్గం శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లో బొడ్రాయి( నాభిశిల ) ప్రతిష్టాపన మహోత్సవానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, బొడ్రాయి( నాభి శిల ) కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి చాలా గొప్పదని బతుకమ్మ పండుగ అయిన, బొడ్రాయి పండుగ అయిన, దసరా పండుగ అయిన ప్రజలందరూ కలిసిమెలిసి



గొప్పగా జరుపుకునే సంస్కృతి మన తెలంగాణ రాష్ట్రంలోనే ఉందన్నారు. బొడ్రాయి పండుగ ప్రతిష్ట మహోత్సవానికి తనని ఆహ్వానించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా అన్నారు. ప్రజలందరూ అమ్మవారి ఆశీర్వాదంతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అన్నారు. హైదరాబాదులో పెద్ద పెద్ద పెట్టుబడులు వచ్చి నూతన కంపెనీలు నెలకొల్పి వ్యాపారాలు అభివృద్ధి చెంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు వచ్చి, హైదరాబాదు నగరం అంతర్జాతీయంగా అభివృద్ధి చెంది పూర్వవైభవం రావాలని ఆకాంక్షించారు.అనంతరం మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కనుమరుగవుతున్న మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రాణం పోస్తూ ప్రజలందరూ కలిసిమెలిసి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ బొడ్రాయి పండుగ వేడుకను జరుపుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు అంటే కేవలం ఎన్నికల అప్పుడు మాత్రమేనని, మిగతా రోజులన్నీ తమ ప్రాంత అభివృద్ధి కోసం, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రాణం పోసేందుకు పాటుపడతామంటూ అన్ని పార్టీల రాజకీయ నాయకులు, అన్ని కుల సంఘాల పెద్దలు అంగరంగ వైభవంగా బొడ్రాయి పండుగ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలందరూ బొడ్రాయి పండుగ ప్రతిష్ట మహోత్సవం వేళ భక్తిశ్రద్ధలతో బోనాలను నెత్తిన పెట్టుకొని ఇక్కడకు వచ్చి సమర్పించడం హయత్ నగర్ లో



ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఇదే ఆనవాయితీని భవిష్యత్తులోనూ కొనసాగిస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ పటంలో నిలపాలన్నారు.ఈ సందర్భంగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాజీ మంత్రులు శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి లను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళ్లెం రవీందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి,మాజీ కార్పొరేటర్ కొప్పుల విటల్ రెడ్డి,భాస్కర్ సాగర్,జకిడి రఘువీరారెడ్డి,గజ్జి భాస్కర్,బిజెపి నాయకులు శ్రీధర్ గౌడ్,ఎర్ర రవీందర్, పారంధ రమేష్,జనిగే విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యేండ్లు నిలిచేలా మేడారం అభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి..**

నిలిచేలా మేడారాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్, బిజెపి పార్టీలు పని కట్టుకొని విమర్శలు చేస్తున్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలు, మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు చేదోడు వాదోడుగా నిలబడుతుంది అన్నారు.సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శమన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రతి మహిళా సంఘానికి వడ్డీలేని రుణాన్ని ఇచ్చి.. ప్రతి మహిళను కోటీశ్వరులను చేయడం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. ఇప్పటి వరకు ములుగు నియోజక వర్గంలో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత గిరిజన వాడల్లో సిసి రోడ్స్ డ్రైనేజీలు కల్వర్టులు మంజూరు చేశానన్నారు మంత్రి సీతక్క. ములుగు నూతన బస్ స్టాండ్ ఏటూరు నాగారంలో బస్ డిపోకు నిధులు 80 కోట్ల రూపాయలతో



టూరిజం డెవలప్మెంట్, పంచాయితీ రాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు సుమారుగా 310 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించినట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి. గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు. పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి. పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇస్తాం.రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, కోట్లు ఉన్న ఆసాములకు రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు.

## నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్

**మొదటిపేజీ తరువాయి..**

సమర్పించాల్సి ఉంటుంది. నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేసేందుకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని ఎన్నికల అధికారులు తెలిపారు. అక్టోబర్ 22న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. అలాగే అక్టోబర్ 24వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. అదే రోజు సాయంత్రం అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. నవంబర్ 14న యూసఫ్ గూడలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసి ఫలితాలను అదే రోజు ప్రకటిస్తారు.పోర్టల్ ద్వారా డిజిటల్ నామినేషన్ సమర్పించేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు. అయితే క్యూఆర్ కోడ్‌తో కూడిన ప్రింటెడ్ హార్డ్ కాపీ తప్పనిసరిగా సమర్పించాలని ఎన్నికల అధికారులు తెలిపారు. ఆన్‌లైన్ డిపాజిట్ బ్యాంక్/ట్రెజరీలో క్రెడిట్ అయి ఉండాలిబీ లేకపోతే మాన్యువల్ డిపాజిట్ చేయాలి. మరిన్ని వివరాలకు రిటర్నింగ్ ఆఫీసర్‌ను సంప్రదించాలన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం తుది ఓటర్ల జాబితాను ఎన్నికల అధికారి, బీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఇప్పటికే విడుదల చేశారు. మొత్తం 3 లక్షల 98 వేల 982 మంది ఓటర్లు ఉండగా ఇందులో 2,07,367 మంది పురుష ఓటర్లు ఉండగా, 1,91,590 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలాగే ఇతరులు 25 మంది ఉన్నారని ప్రకటించారు. నియోజకవర్గం ఓటర్లలో 80 ఏండ్లకు పైబడిన వృద్ధుల్లో పురుషులు 3,280 మంది, మహిళలు 2,772 మంది ఉన్నారు. ఇక ఎన్ఆర్ఐ ఓటర్లు 95 మంది కాగా, సర్వీస్ ఎలక్టోరల్స్ 18, పీడబ్ల్యూడీ ఓటర్లు 1,891 మంది నమోదయ్యారు. నియోజకవర్గంలో 407 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతితో అనివార్యమైన జూబ్లీహిల్స్ ఎన్నికలు.. అన్ని రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది. ఎవరికి వారు ఈ స్థానం కైవసం చేసుకునేందుకు వ్యూహ ప్రతివ్యూహాలతో సిద్ధమవుతున్నారు.

# బీసీ రిజర్వేషన్లపై పోరాడుదాం

**మొదటిపేజీ తరువాయి..**

ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. రాష్ట్ర బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నీలం వెంకటేశ్, గ్రేటర్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరడి భూపేశ్ సాగర్, పలు బీసీ సంఘాల నేతలు సి.రాజేందర్, జిల్లపల్లి అంజి, పగిళ్ల సతీశ్, అనంతయ్య, రాజ్ కుమార్ తదితరులు దీనిలో పాల్గొన్నారు. తెలంగాణ బంద్‌కు మద్దతు ప్రకటించని పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. దీనిలో భాగంగా శనివారం కాచిగూడలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బంద్ తర్వాత బీసీల మిలియన్ మార్చ్‌ను నిర్వహించి, హైదరాబాద్‌ను దిగ్బంధం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. బంద్‌కు మద్దతు ప్రకటించారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లపై హైకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఏం చేయాలి అనే విషయంపై తెలంగాణ ఎన్నికల సంఘం న్యాయ నిపుణులను సంప్రదిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ జీవో 9, తదనంతర ఎన్నికల ప్రక్రియ నిమిత్తం జారీ చేసిన 41, 42 జీవోల అమలును మాత్రమే నిలిపివేస్తున్నట్లు హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల్లో స్పష్టంగా ఉంది. అంతే కాకుండా ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవడం లేదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. 50 శాతం రిజర్వేషన్‌లు మించకుండా మిగిలిన సీట్లను దామాషా పద్ధతిలో ఓపెన్ కేటగిరీ కింద పరిగణనలోకి తీసుకుని ఎన్నికలు నిర్వహించుకోవచ్చని తెలిపింది. అయినా కూడా రిజర్వేషన్‌ల అమలుపై మళ్లీ సందిగ్ధత మొదలవుతోంది. ఇప్పటికే 42 శాతం రిజర్వేషన్‌ల ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో పంచాయతీలు, వార్డుల కేటాయింపు ప్రక్రియ జరిగింది. ఇలా విభజించాల్సింది రాష్ట్ర ప్రభుత్వమే.

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం సాధనే లక్ష్యంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో 'తెలంగాణ బీసీ జేఏసీ' ఏర్పాటు అయింది. తాజాగా ఏర్పడిన బీసీ జేఏసీ ఛైర్మన్‌గా ఆర్ కృష్ణయ్య , వైస్ ఛైర్మన్‌గా వీజీ నారగోని వ్యవహరిస్తారు. బీసీ జేఏసీలో కీలకంగా వ్యవహరించడానికి ఆరుగురితో కమిటీని ఏర్పాటు చేశారు. బీసీల రిజర్వేషన్ పెంపు నినాదాన్ని బలంగా ముందుకు తీసుకెళ్తామన్నారు .

## వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం

తెలంగాణలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అలర్ట్ జారీచేసింది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక ప్రకటన చేసింది. శనివారం దక్షిణ కోస్తా ఆంధ్ర తీర ప్రాంతంలో కొనసాగిన ఉపరితల ఆవర్తనం ఆదివారం ఉదయం నైరుతి బంగాళాఖాతం ప్రాంతానికి తరలిపోయింది. నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రం నుండి తిరోగమనానికి రాగల రెండు, మూడు రోజుల్లో అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొంది. దీని ప్రభావంతో రాగల మూడు రోజులు రాష్ట్రవ్యాప్తంగా మోస్తారు నుంచి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. దీంతో పాటు.. ఈదురు గాలులు, పిడుగులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.సోమవారం తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. మంగళవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఆదివారం, సోమవారం, మంగళవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో 30 నుండి 40 కి.మీ వేగంతో కలిగిన ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని.. హ్కెదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదివారం జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది.. సోమవారం పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. మంగళవారం కూడా తెలంగాణ అంతటా వర్షాలు కురిసే అవకాశం ఉంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967